Reg. No. 757

నవసరస్వతి

[మాసపత్రిక]

అవధాని స్వర్ణాకరవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జనపాటి పట్టాభిరామశాస్త్రిచే
ప్రచురింపఁబడుచున్నది.

గుంటూరు.

సంపుటము 31 | 1939 వ ॥ ఆగస్టు నెల | సంచిక ౮

విషయములు.

చందాప్రమాణము సంవత్సరమునకు

ప్రధానపోషకులకు	రు 25 0 0	సహాయకులకు	రు 5 0 0
పోషకులకు	10 0 0	చందాదారులకు	రు 3 0 0

Printed at the Chandrika Press, Guntur,
and published at Guntur by the Editor, Astavadhani
Janapati Pattabhirama Sastry,
author of Nagarakhandam, Swarnakaravvavanaram
etc., etc.

రాజపోషకులు.

శ్రీమంతు, రాణి ఆదిలక్ష్మీదేవమ్మ బహాదరుగారు,
గద్వాలసంస్థానము.

ప్రధానపోషకులు.

౧ శ్రీశ్రీ జగద్గురు సచ్చిదానందాభినవశంకర భారతీస్వాములవారు
హంపి.

౨ శ్రీశ్రీ జగద్గురు. అభినవోద్దండ విద్యానృసింహభారతీ
స్వాములవారు, పుష్పగిరి

౩ ఇనిగెల వెంకటధర్మారెడ్డి సర్దేశముఖుగారు – ఆత్మకూరు.

౪ తంగెడ నరసింహారావుగారు, కరణము, మోర్జంపాడు.

౫ ఆర్. రామారెడ్డిగారు, వైవముదిన్నె.

౬ రాజా సురభి వెంకటరత్నాంబ బహాదరుగారు,
రాణి, ఆఫ్ జటప్రోలు, కొల్లాపురము

౭ శ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామివారు, యాదగిరి.

౮ రాజా రఘునందనసింగుగారు, నెల్లుట్ల.

౯ లింగాల గంగారెడ్డి దేశముఖుగారు, గుణపురము.

పోషకులు

౧ జాగర్లమూడి కుప్పుస్వామినాయుడుగారు, కారంచేడు.

౨ రాజా కందుకూరు బాలసూర్యప్రసాదరావు బహద్దరు
జమీందారుగారు - దేవిడి

౩ రాయప్రోలు రాఘవదీక్షితులుగారు, పోలీసు సర్కిలిన్స్పెక్టరు,
గూడూరు

౪ తాండ్రి వెంకటకృష్ణారెడ్డి దేశముఖుగారు, బసవాపురము.

౫ రామచంద్రారెడ్డి దేశముఖుగారు, ఇసునూరు.

అభినవసరస్వతి

సంపుటము } ప్రమాదీచనామసంవత్సరము
అధిక శ్రావణమాసము. { సంచిక ౫

కృతివిమర్శనము

లలిత — గ్రంథకర్త శ్రీరాముల సచ్చిదానందశాస్త్రిగారు. జనులు కొందఱు సంఘసేవా వ్యాజమున సల్పు దుష్ప్రచారఫలితమును దొలఁగించుటకు సాంఘికనాటకముగా రచింపఁబడిన దీలలిత. ఇది ప్రదర్శనమున కొక్కింత బహుళమగునని శాస్త్రిగారు సందేహించుచున్నారు కాని సినీమాయుగము చివరవఱకు నట్లు చింతింపవలసిన పనియే లేదు. సనాతనధర్మపరులును భాషాభిమానులును బహ్వాదరముతోఁ బఠింపఁదగు పరికరము లన్నియు బాగుగా నిందుఁ దాఁ గూర్చి సచ్చిదానందశాస్త్రిగారు శ్లాఘ్యమాను లైనవారు శాస్త్రిగారి నిశ్చితాభిప్రాయము నిందలి మాధవశర్మపాత్రద్వారమున నెట్లు వెల్లడించిరో దిగువఁ దిలకింపుఁడు.

చం. కలిమి నశించుఁగాక. గిరికందరసీమల నుండఁగాక. నన్
కలఁతురుగాక దుర్మతులు. గల్గెడుఁగాక విపత్పరంపరల్.
వెలసెడు ధర్మశాస్త్రముల వేఱువిధంబుగ మార్పఁజాల నే
పలుకఁగఁజాల నా నిగమపంక్తులకున్ వికృతార్థ మెన్నఁడున్.

ఇట్లే యీసమయమునఁ బండితులు చేయవలసిన పనిని

ఉ వక్తలుగారె మీరలు ? సభల్ వెలయింపఁగలేరె ? వేదశా
స్త్రోక్తులు దెల్పలేరె ? వినకుండునె లోకము ? ధర్మలాభముల్
వ్యక్తమొనర్చి దేశహితవాంఛఁ జరించిన దివ్యులైన మీ
శక్తికి లొంగరే ? నిగమసంపద కన్యము సాటివచ్చునే ?

అని స్పష్టీకరించిరి. బహుజనులు పరధర్మప్రవాహమునఁ బడి కొట్టుకొనిపోవు ప్రకృతకాలమున స్వధర్మనిర్వహణార్థము సల్పఁబడు స్వల్పసంఖ్యాక సనాతనధర్మపరుల ప్రయత్నము చాల హాస్యాస్పదమని పెక్కండ్రు వెక్కిరించుచున్నవారు. అట్టివారికి

మ పరభాషల్ పరవేషముల్ పరుల భావం బెందు వెల్గందనీ
పరధర్మంబులె ధర్మమంచు జనముల్ భాషింపనీ దేవతా
దరముం జూపి స్వధర్మమున్ నెఱపు కాంతల్ పూరుషుల్ లేరె? ఈ
భరతోర్వీస్థలి ధర్మవార్నిధులఁ బూడ్పన్ శక్యమే యెరికిన్ ?

సీ. సల్పుచుండుట లేదె ? సవనంబు లందందు
కర్మకాండము జీవగఱ్ఱగాఁగ
వెలయించుటలు లేదె వివిధాలయంబులు
భక్తికి రత్నాలబాటగాఁగ
నెలకొల్పుటలు లేదె నిగమాధ్యయనశాల
లమలవిజ్ఞానసౌధములుగాఁగ
అర్చించుటలు లేదె యధ్యాపకులనెల్ల
తతవేదతరు వసంతంబుగాఁగ
అన్యదేశంబు లెఱుఁగని యాత్మవిద్య
పాఠలం బద్దెముల మహాభాష్యములను
విని పఠించుచు విజ్ఞత వెలసియున్న
భరతభూమిని ధర్మనుల్ కొఱతవడునె ?

అని మాధవశర్మచేతనే యిందు మఱుమాట చెప్పింపఁబడినది. మాధవశర్మ బిడ్డ లలిత పేరనే యీనాటకము సలుపఁబడినది. ఆయమ భర్త మురహరిశర్మయే యిందు ముఖ్యనాయకుఁడు. తండ్రి రామచయనులు ముప్పదివేలు ఖర్చుపెట్టి మురహరిశర్మచేత లండనుకుఁ బంపి బారిష్టరుపరీక్ష ప్యాసుచేయించి పలలాశనాదులచేఁ బతితుఁడైన యతనిచేఁ బదంపడి బహిష్కృతుఁడైనప్పుడు పలికిన పలుకులు పరికృతపు ధర్మబ్రాహ్మణుల స్మరింపఁజేయుచుండుటచేఁ గొన్ని క్రిందఁ గొందుపఱుపఁబడియెడిని

"రామచయనులు (లేచి శరీరము తుడుచుకొని దెబ్బచూచికొని రక్తము తుడుచుకొనుచు) ... మురహరీ ! ఎంతపనిచేసితివి ? (దుఃఖముతో) నారక్తమును నాకనులకుఁ జూపించితివే ? ముప్పదివేలు ఖర్చుపెట్టి నీచేనే నెట్టిగౌరవమును బొందితినిరా ? ఆహా ! ... పుత్రునిచేఁ దండ్రి గంగాభిషేకము చేయించుకొను మర్యాద పోయి కాలవశమున...సురాభిషేకము చేయించుకొననయ్యెనే ? అయ్యో ! నేనెంతపాపిని ? ...ధన మంతయు...స్వమతవిముఖుఁడగు నవివేకిపాలు చేసితినే ? వేదవేదాంగవిదులగు మహాబ్రాహ్మణు లుపనిషద్వాహినులఁ బ్రవహింపఁజేసిన పవిత్రస్థల మిట్లు మద్యశాలయయ్యెనే ? యజ్ఞస్వరూపుఁడగు శ్రీమహావిష్ణువు నర్చించిన ప్రదేశ మంతయు మాంసాపణ మయ్యెనే ? వేల సం॥ల నుండి సర్వజనాదరము బడసి యింద్రాదులనుగూడ భయపెట్టిన బ్రాహ్మణ్యము .. మాంసపుముక్కలతో బ్రాందిగ్లాసులతో సర్వనాశనముకావలసివచ్చెనే ? . .స్వకులాచార దూరుఁడవు. నీకింక నిష్కృతి లేదు. స్వేచ్ఛాచారులారా ! పదవుల నమ్మి ప్రస్తుతస్థితిని జూచుకొని గర్వింపకుఁడు. ధర్మహానిఁ జేసెడు మీ కింక హైన్యము తప్పదు"

ఏతద్గ్రంథకర్తలగు సచ్చిదానందశాస్త్రిగారు కవితావిషయమునఁ బ్రత్యక్షముగనో యేకలవ్యన్యాయమునో తిరుపతివేంకటకవులకు శిష్యులై మైలవరముకంపెని

వారు మొదలగు నటకులచేఁ బ్రదర్శితమై ప్రబలప్రతిష్ఠసంపాదించిన సావిత్రిమున్నగు నాటకముల రచించి సత్కీర్తి సంపాదించుటయే కాక తర్క-వేదాంత విశారద బ్ర. ముదిగొండ వెంకటరామశాస్త్రి గారికి ముఖ్యశిష్యులై వేదాంతశాస్త్రముగూడ విశేషించి చదివినవారగుట నీగ్రంథమునఁ గర్మయోగజ్ఞానవిషయములే కాక కాలానుగుణముగు చాలవిషయములు సర్వజనులును సమభ్యసింపఁదగినవి చక్కఁగసమకూర్చిరి. అందును దృశ్యప్రబంధమగుటచే నద్దము వలె నీగ్రంథ మఖిలము సుఖముగాఁ జూపెంచెడిని. దీని వెల 1—0—0. వలయువారు బెజవాడ పూర్ణానందము పేటకుఁగాని కృష్ణాజిల్లా ఆగిరిపల్లెకుఁ గాని గుంటూరుజిల్లా బెల్లంకొండ పోష్టుకుఁజేరిన యోంకారమందిరమునకుఁ గాని శాస్త్రిగారి పేర వ్రాసికొనవలెను.

—♦ మధుర ♦—

అయ్యో మధురా! నీమహిమ మంటఁగలిసెనే? అనాదికాలమునుండి ప్రసిద్ధ గన్న నీకు నేఁటి మాయావులచర్యలనుండి కళంకము గలిగెనే? ఈనీకళంకము దశదిశలఁ బ్రాఁకి ప్రతిధ్వనించుచున్నదికదే? నీ కండగానున్న మీనాక్షీ సుందరేశ్వరుల మందిరములలోనికే వైద్యనాథయ్యరు మున్నగు హరిజనసేవకు లనునామాంతరముగల మోసగాండ్రు చేయుచుండిరికదా! శాస్త్రవిరుద్ధకార్యముల జరుపుచుండిరికదా! ఇది తగునా? నీమహత్వము శైథిల్యమొందలేదా? ప్రస్తుత మీ మోసమునకు వర్ణసంకర వివాహకారకులు భారతదేశనాయకులుఁ గోవెలలకుఁ గులటాకుటీరములని బిరుదమిడిన మహాత్ములు నగు రాజాజీ గాంధిగార్లు సంతసించిరికదా? నీయందుఁగూడఁ గలిమహారాజు కృపాకటాక్షము ప్రసరించినదా? వర్ణాశ్రమధర్మకర్మాచారనిర్మూలనకార్యకరణదీక్షాబద్ధకంకణులగు కాంగ్రెసువారు దేశమును శాసించు ప్రభువులముగదా యని యనుకొనుచుండిరి. ఇఁక మాకేమిభయమని మచ్చరించిరి. కానిమ్ము. వీరికృత్యము మాప సనాతనులు లేకపోలేదు. వారి కండయైన సనాతనుఁడే లేఁడనుకొనిరి కాఁబోలు. నీయందు జరిగిన కృత్యమును గనుగొని వర్ణాశ్రమ ధర్మరతులగు సనాతనుఁడే సంతకములఁజేసి యుక విన్నపమును వ్రాసి నివేదించుకొనఁ నది దేవస్థానోద్యోగులచే నిరాకరింపఁజేసిరి. సనాతనులు హరిజనసేవకకృత్యము సాక్షేపము నక్రమము వంచితము నని నిరూపించి యాదేవాలయమునకు సంప్రోక్షణాదులఁ గావించి యథాప్రకారముగా భట్టరులచే నిత్యపూజాదులఁ గావింపవలసినదని లేఖల నంపఁ నది తిరుగఁగొట్టించిరి. తొందరలేదు. ధర్మ మింకను జాలకాలము నిలువఁ గలిగియున్నది. త్రికాలజ్ఞులగు మహర్షులమాటలు మనవారి మాటలవలె బూటకములుఁ మూఢులు గాని లౌకికవానికరంబులు గాని కావు. ఇంకను చెప్పిటచ్చోట ధర్మపరాయణులును గాంధిద్వేషులు నగు సనాతనులు బ్రతికియున్నారు. వారు శక్తికొలఁది నిట్టి యధర్మకార్యములను రూపుమాపఁ బలుభంగులఁ బ్రయత్నించి తీరుదురు. ఇపుడు నీప్రదేశములో నక్రమ సాక్షేప హరిజనదేవాలయప్రవేశము రూపుమాపుటకొఱకై ధర్మవీరదళము సిద్ధమగుచున్నది ... అర్చకు లర్చించుట మానిరి. భక్తులు ప్రార్థనాదులను భవనముకడనే చేయఁగడఁగిరి. ప్రజలు సంప్రోక్షణాదులు జరుగవలె

నని పట్టుఁబట్టిరి. ఇందులకుఁ బ్రతిగా హరిజనసేవకులు దౌర్జన్యమునకుఁ బూనుకొనిరి. ధర్మకర్తలును సంస్కర్తలును గాంగ్రెసువారును ప్రభుత్వమువారును హరిజనసేవకులును నేకీభవించి వారి యిచ్చవచ్చినట్లు చేయుచున్నారు. ప్రస్తుతము వీరికత్తి కెదురుకత్తి లేనట్లు తోఁచుచున్నది ... కాని శ్రీరాజాజిగారు 9-7-39 తేది మద్రాసులో వైదికులు నిర్వీర్యులుగారు, వారెంతపనికైనను బూని సాధింపఁగలరని యుపన్యసించిన దానింబట్టి యెచటనైన నొక రిరువురైన నుండరా ? ఉండితీరుదురు. ధర్మరక్షణము గావింతురనుటకు సందియ ముండదు. సనాతను లందఱు నిర్వీర్యులైనపుడు సనాతనుఁడే భగవద్గీతలో శపథించిన ట్లవతరించి తన సనాతన ధర్మమును రక్షింపఁగలఁడు. ధర్మఏవ హతో హంతి ధర్మో రక్షతి రక్షితయనునది యెప్పటికైనను యథార్థ మగును.

—♦ హరిజనసేవకసంఘమువారి మోసము ♦—

మీనాక్షీ దేవాలయములో హరిజనప్రవేశము జరుగునప్పుడు సనాతనులు సిద్ధముగా లేరు. జూలై 15 వ తారీఖు తరువాత హరిజనప్రవేశము జరుగునని హరిజనసేవకసంఘాధ్యక్షులు ప్రకటించిరి. కాని హఠాత్తుగా నెవరు లేని సమయమున హరిజనులను దేవాలయములోఁ బ్రవేశింపఁజేసి సనాతనులను మోసముచేసిరి. ఆరోజు శనివారమగుటచే దేవాలయములో నొక భట్టారకుఁడుమాత్రమే కలఁడు. అర్థమండపమందుఁగాని మహామండపమందుఁగాని యెవరును లేరు. ఆసమయమున హరిజనప్రవేశము జరిగెననియు సంప్రోక్షణము జరుగువఱకుఁ బ్రార్థనలు జరుపరాదనియు వర్ణాశ్రమస్వరాజ్యసంఘమువారి యాజమాన్యమున జరిగిన మహాసభలో నధ్యక్షులు రావుసాహెబు నటేశయ్యరుగారు నుడివిరి ...

—♦ సత్యాగ్రహము ♦—

మమ్మ్ర క్షమించిన సత్యాగ్రహాన కింకొక పేరు పెట్టవచ్చు. మొండితనము. ఏదో యొకటి పట్టుకొని కూర్చుండుట. ఎవరెంత చెప్పినను వినకపోవుట. ఈసత్యాగ్రహము వచ్చినప్పటినుండి దేశములో నదివఱకుండెడిశాంతిపరిస్థితు లన్నియుఁ దాఱుమాఱైనవి. అన్నదమ్ములమధ్య, భార్యాభర్తలమధ్య, తండ్రికొమాళ్ళమధ్య- ఈయాయుధ ముపయోగింపరాని కార్యము లేదు. పరీక్షలో విద్యార్థులు తప్పినారనుకొనుఁడు. వాండ్రు సత్యాగ్రహము. ఉద్యోగాలు దొరకలే దనుకొనుఁడు. సత్యాగ్రహము. ఇదివఱలో మొండిబండవాం ... డనుకొనెడివాండ్రు. ఇప్పుడాబిరుదు సత్యాగ్రహులకుఁ దక్కినది. ఎంతఎక్కువ మొండితనము వహించిన నంత గొప్పసత్యాగ్రహియన్నమాట. ఇదిచూచినఁ బసిపిల్లలవలెఁ గనఁబడుచున్నారు సత్యాగ్రహులు. ఈమొండితనానకుఁ గర్తగారైన గాంధీగారే తమ యనుచరులకు బుద్ధిచెప్పవలసివచ్చును. ఒకయాయన తల బద్దలుచేసికొని చచ్చెదననును. ఇంకనొకయాయన జలసమాధిచేసికొందుననును. మొండితనము మితిమీఱిపోవుచున్నది ... భవితవ్యతా భవత్యేవ... పూర్వము దొంగలగురువులందఱు నిప్పుడు ప్రభువులైనారు. (Oriental Historical Mss

Taylor) వాండ్రియధికారము చెలాయింపు కడ్డమువచ్చెడివాండ్రందఱును దుర్మార్గులైనారు. వాండ్రు సత్యాగ్రహము చేయుచుండఁగా ప్రభువు లధికారవర్గముతో మొఱపెట్టుకొనుచున్నారు ... మొండిగురో ర్బండశిష్యయని యొక సామెత యున్నది. మొండితనానకు మొండితనమే యుపయోగించవలె. కాఁబట్టి మొండి సత్యాగ్రహానకు మొండి 144 సెక్షనే జవాబు ... హరిజనులు దేవాలయప్రవేశముకోసము సత్యాగ్రహముచేయుట మంచిదేయని దేశమంతయు ననుకొందురు. కాని పనికిరాదని సనాతనులు సత్యాగ్రిహము చేయునట్లైన దాని నేమందురో మాకుఁ దెలియకపోలేదు. ఏమనెదరా ? తప్పనియెదరు. ఎందుచేత ? వాండ్ర యభిప్రాయమగుటచేత. దాని కప్పీలులేదుకాదూ ? కాని మే మట్టువంటి మొండితన మెప్పుడును జేయము. మేము కేవలము పురుషకారముమీఁద నాధారపడెడివాండ్రము కాదు. దైవకృపచే సహకృతమైన పురుషకారము మాయాశయము. మానవబుద్ధి కనవస్థ యని వాండ్రు గ్రహించుట లేదు కాని మా కానమ్మక మున్నది. వాండ్రి నాయకుఁడైన గాంధీగారే నేను దప్పు చేసినానని యప్పుడప్పు డొప్పుకొనును గాని యాయన యనుచరు లంతపాప మెప్పుడును గట్టుకోరు. కాంగ్రెసు మొత్తములో సర్వజ్ఞుఁడనని యనుకొననివాఁ డొక్క— గాంధీగారే. ఆయనయనుచరులో ! వల్లభాయి రాజాజిగార్ల దగ్గఱనుంచి ఖద్దరు కట్టుకొని యబద్ధపుసాక్ష్యము చెప్పెడివానిదాఁక నందఱు సర్వజ్ఞులే. ఇంతకంటె దేశనాశనానకు వేఱుమార్గము లేదు. కాని నాశనమే పునస్సృష్టికిఁ బూర్వాంగము. బహుశః, ఈవిధముగా లోకనాశనము కావలెనని పరమేశ్వరసంకల్ప మైయుండవలె. కాకపోయిన విద్యాధికులనఁబడెడివాండ్రలో నింత సంప్రదాయనిరసన ముండునా ? నాశనానకుఁ బూర్వమే నేను సర్వజ్ఞుఁడ ననుకొనుట తటస్థించును. హిరణ్యకశిపుఁడు నాశనానకుఁ బూర్వమే తానే దేవుఁ డనుకొన్నాఁడు. రావణుఁడు నాశనానకుఁ బూర్వమే పరమేశ్వరావతారమును గుర్తించలేదు. శిశుపాలుఁడు కనులతోఁ జూచుచునే పొరపాటుపడినాఁడు. దుర్యోధనునికి విశ్వరూపదర్శనమిచ్చినను జ్ఞానము రాలేదు. అత్యుచ్చ పతనహేతువు. అందులోఁ దా నీసంతతివాఁడనని మఱచుటకంటె వేఱుపాప ముండునా ? తల్లిదండ్రుల మఱచినవాని కింక నేమిగతి పట్టును ? పాపము శాంతించుఁగాక. (దివ్యవాణి)

స్త్రీకిఁ బురుషసంబంధము తప్పునా ?

స్త్రీలందఱును గలసి సంఘములోఁ గ్రొత్తమార్పులను దెచ్చెడికాలము సమీపించుచున్నది. సంఘమందు మార్పులని వా రనుకొన్నను స్త్రీత్వమందే మార్పులుగలుగుట తప్పదు. బహిరంగముగా స్త్రీలు చెప్పకపోయినను వారి హృదయములం దుండఁగల భావ మేమైయుండును? వివాహమునందు మార్పులు కల్పించుట. పురుషునకును స్త్రీకిని గల సంబంధమును నిరూపించుట. పురుషులు స్త్రీలను పైకి రానీయక యణఁచివేయుచున్నారనియు స్త్రీల సర్వస్వమును బురుషులపైననే యాధారపడియున్నదనియు

వారు చెప్పుదురు...ఈనాఁటి యువతి తనంతటఁ దాను విడిగా...జీవింపఁ బ్రయత్నించుచున్నదికాని యది నిష్ఫలము. సృష్టిక్రమము ననుసరించి యర్ధాంగి కాఁగల స్త్రీ పూర్ణాంగి యెట్లగును? పురుషుఁడును స్త్రీయును గలసినపుడు సృష్టి జరుగుచున్నది. మానవజాతి యెంతవఱకు భూలోకమం దుండునో యంతవఱకుఁ బురుషునకు స్త్రీకి సంబంధ ముండకపోదు. వివాహములు కాకపోవు. అయితేఁ జాల స్త్రీలు నిజతత్త్వము దెలిసికొనఁజాలక పురుషుల నన్యాయమార్గప్రవర్తకులని నిందింతురు... స్త్రీ ... ఎక్కువస్వాతంత్ర్యమును గోరి వైవాహికసంబంధమును నిరసించి తన యభిరుచి ననుసరించి విడివడఁ బ్రయత్నించును పురుషునితోఁ బోటీగా ... నిలుచును. తన తత్త్వమును మఱచును. అట్టిసమయమందు సంసారమందలి సౌఖ్యము పూవుపూచి తావినీని ఫలింపనేరదు. ఎండి మోడై పోవును. తారతమ్యమునుబట్టి ... ప్రాపంచిక విషయములందు స్త్రీ పురుషునివలె సామర్థ్యమును గలిగి యుండలేదు ... లావణ్యమునకు గనియనఁదగునది స్త్రీ . వలపించు నేర్పు స్త్రీ సహజముగాఁ గలిగియున్నది... ఇట్టి సహజగుణములను దుర్మార్గముగా నుపయోగించినచో సాలెపురుగు తానల్లిన గూటిలోఁ దానే చిక్కుకొనినట్లగును...జాతీయౌన్నత్యమునకు స్త్రీలే మూలకారణమని స్త్రీలందఱును దెలిసికొనవలయును. దేశచరిత్రము చదువఁగా ... ఒక్కొక్క జాతీయపతనమునందు స్త్రీలలో నీతిభంగమైపోవుటయే ప్రథమకారణముగాఁ గన్పట్టుచున్నది. నీతిని నిల్పఁబెట్టఁగల నైపుణ్యమును బలమును స్త్రీలయందే కలదని స్త్రీ లెఱుంగవలెను ...

(పి. సుభద్ర)

చ. మనమున నీస్వతంత్రేచ్ఛ యెటుల? మానవజాతిని స్త్రీకిఁ బూరుష
ప్రణిహితనిత్యసంస్మృతియె హాయిని సౌఖ్యముగాక తానగై
ఘనము స్వతంత్రతం దగ జగంబునఁ దాల్చినఁ గార్యసిద్ధి కె
వ్వని యనుమోద మందు? నయిభార మదెవ్వరిదో? గ్రహింపుఁడు.

చ. అబలల మేలుకావలదొకో? అనుకూలరీతిగ నాదుజాతియుక్
ప్రబలతె యంచుఁ బల్కుదురు? పల్కిన సంతసమే నిరాశ్రయ
ప్రబలత పాడుకొల్పఁగల బాధ్యత నెచ్చెలి కున్నదంచు నే
విబుధులుపల్కఁ జెల్లునని వేడ్క వచింతురు సంఘవేదిపై?

సీ. అష్టవర్షముల కన్యాలంకారము ...
జాలదంచు వచింపఁబోలదయ్య.
పరిణయంబుచో మనోవర్తనవలెఁగాని
యనయమువస్తుఫలా లేమరయునయ్య?
యౌవన మలయువవ్యాప్తి యిచ్చునుగాని
చిత్తశుద్ధి యదెట్లు చేయునయ్య?

తలిదండ్రులును మన స్వత్వంబువలెఁగాని
ఎందఱుండినను నింకెందుకయ్య ?
దైవమును నమ్మి తన తలిదండ్రు లనుపు
మార్గమునఁ గన్యనైనను మనసు నడిగి
తగిన వరనిర్ణయము సేయఁదగునుగాని
వయసు పైకొని కోర వివాహ మగునె ?

సీ॥ మద మంకురించిన మత్తేనుఁగుఁగున్న
ధరణి యుక్తాయుక్త మెఱుఁగఁగలదె ?
కుబుసంబు వీడి పైకొనఁగోరిన భుజంగి
దోనఁజేర్చునే యహితుండికాఁడు ?
అవయవంబులు నేసి యలరిన పెనులత
అల్లునే చెంత వృక్షాశ్రయంబు ?
గాలిపాఱిన వ్రేళ్ళఁ గ్రాలిన తరుమూల
ముల్లసిల్లునె ధరఁ బల్లవములు ?
ఉత్పతనభావ మెఱుఁగ లేకున్న నాఁడె
మానసమె దైవచోదితమగ్నమగు
కాని పలుమాడలు నేర్చి పూను టెట్లు ?
వయసు పైకొని కోర వివాహ మగునె ?

(గాడేపల్లి వీరరాఘవశాస్త్రి, గద్వాలసంస్థానపండితుఁడు)

బ్రాహ్మణసంఘ సమాచారము

(గరికిపాటి వెంకటశాస్త్రిగారు)

మహారాజశ్రీ, ఆంధ్రపత్రికాధిపతులకు.

అయ్యా !

మీరు **4-7-1939** తేదిని మీపత్రికాసంపాదకీయమున శాస్త్రం శస్త్రమను శీర్షికక్రింద నాయధ్యక్షతక్రింద జరిగిన యేలూరుబ్రాహ్మణమహాసభనుగూర్చి మీ విలేఖరిపంపిన వృత్తాంతము నాధారము చేసికొని కాఁబోలుఁ జేసిన విమర్శ చూచి పలువురు నాకు సదరు సభను గూర్చి వ్రాయవలసినదిగాఁ గోరుటచేతను మీవిమర్శ యథార్థాంశములపై నాధారపడియుండక పోవుటచేతను సదరు మీవిమర్శన వలనఁగలుగు దురూహలకుఁ దావులేకుండఁ బాఠకులకుఁగలుగు సంశయనివృత్తికొఱకు క్రిందిగువ నుదాహరించిన యంశములను మీపత్రికాముఖమునఁ బ్రకటింపఁగోరుచున్నాను.

వంశపరంపరగావచ్చు సభాపతిత్వపు మర్యాదనుగూర్చి సదరు సంస్థలో సభ్యు
లైన యిరువురు వివాదపడఁగా నేలూరు పట్టణవాస్తవ్యులు కొందఱు గౌరవపాత్రులు
బ్రాహ్మణమహాజనసభను సదరు వివాదను దీర్మానించవలసినదిగాఁ గోరినమీఁదట వివాద
పడుచున్న యిరువురిలో నొకరు హక్కుదారులని 18-5-39 తేదీని దీనితో మీనిమిత్తము
పంపిన తీర్మానమును సభవారు తీర్మానించిరి. 1-7-39 తేదీని జరిగిన బ్రాహ్మణమహా
జనసభలోఁ బెట్టవలసినదిగాఁ గోరుచు నోటీసిచ్చిన 2 తీర్మానములును సదరుసభా
కార్యక్రమమునం దుదాహరించి ముద్రింపఁబడినది. సదరు కార్యక్రమముగూడ
దీనితోఁ బంపఁబడినది. అందు 1 వ తీర్మానము లోఁగడ సభవారు సభాపతినిగూర్చి
చేసిన తీర్మానమును రద్దుచేయవలసినదనిమాత్రమే యయియున్నది. సదరుసభ ప్రారం
భమై కార్యక్రమము ననుసరించి మామూలుచర్య జరిగినపిదప 2 తీర్మానములలో
నేతీర్మానము వోటుకుఁబెట్టవలెనను చర్చ వచ్చి సభవార యుద్దేశము ప్రకారము
సభను రద్దుచేయుతీర్మానము ముందు వోటుకుఁ బెట్టఁబడెను. ఆమోదింపఁ బడెను.
అందువలన 2 వ తీర్మానమునకుఁ బ్రసక్తి లేకపోయెను.

సదరుసభను రద్దుచేయుటకుఁగల కారణము లాతీర్మానమందే స్పష్టముగా వివరిం
పఁబడియుండుటచే నూహించవలసిన యవసర మేమియులేదు. సదరు తీర్మానముగూడ
దీనితోఁ బంపుటయయినది. మీరు 1-7-39 తేదిసభ సభాపతి నెన్నుకొనునిమిత్తము
సమావేశమైన ట్లభిప్రాయపడినట్లు కనఁబడుచున్నది. సభాపతి నెన్నుకొనుట తప్పను
విషయ మాదినమునఁ జర్చించుటకు నిర్ణయింపఁబడియుండలేదు. సభాపతిస్థాన మెన్ని
కపై నాధారపడియున్నది కాదు. అట్టి యెన్నిక యేదియు సదరుసభయందుఁ జర్చకు
రాలేదు. అట్టిచో సభాపతిని నియమించవలెనుగాని యెన్నుకొనుట తగదని సభ
యొక్క యభిప్రాయమైనట్లు భావించుట మీకు న్యాయముకాదు. సభాపతి నెన్ను
కొనవలెనా నిర్ణయింపవలెనా యను విషయమే సభలో వచ్చియుండలేదు. దానిని
గుఱించి సభవా రేవిధమైన యభిప్రాయము నిచ్చియుండలేదు. అధ్యక్షు లేవిధమైన
యాక్షేపణయుఁ జేసియుండలేదు. అట్టిచో సభవారు సభాపతి నెన్నుకొనుటకు
మొదలుపెట్టఁగానే యావేశము పుట్టినదనియు వోటింగుపద్ధతి ధర్మశాస్త్ర లొప్పు
కోవన్నారనియు వ్రాయుట మిగుల నాశ్చర్యమును గొల్పుచున్నది. సభ్యులుకాని
కొందఱు ప్రేక్షకులుమాత్రము సభాపతిస్థానము మొదలైన ధర్మవిషయముల కెన్నిక
విధానము తగదని ప్రస్తావించినారు. ప్రేక్షకుల భావమే సభయొక్క భావమని యనుట
యసమంజసము నభావ్యమునగును. మీరు వోటింగుపద్ధతి సభాపతినెన్నుకొనుటకుఁ బనికి
రాదనుచు సభను రద్దుచేయుటనుగూర్చిన తీర్మానము వోటుకుఁబెట్టుట యసంబద్ధమను
విషయమును గోరంతను గొండంతలుగాఁ జేసినారు. వోటింగుపద్ధతి సభాపతినెన్ను
కొనుటకుఁ బనికిరాదను విషయము సభయొక్క యుద్దేశముగా మీ రూహించి వ్రా
యుట భావ్యముకాదు. అదియునుగాక సభాపతిస్థానము వంశపరంపరగా సంక్రమించున
దనియు సదరుస్థానమునకుఁ గొన్ని మర్యాద లేర్పడియున్నవనియు సభాపతియనువాఁడు
మీరూహించిన ట్లీసభయొక్క కార్యనిర్వాహకుఁడు కాఁడనియుఁ దెలియఁజేయు
చున్నాను. సభాపతి నెన్నుకొనుట కీసభవారికే హక్కులేదనియు సదరుసభాపతి

కీసభవారు వోట్లిచ్చుట యనవసరమనియుఁ దెలియఁజేయుచున్నాను. సభ రద్దుచేయుటకుఁ గారణములు సదరు రద్దుతీర్మానములోనే స్పష్టముగానుండఁగా శాశలుతీఱక యాఖరు కాత్మహత్య చేసికొన్నట్లుగా నసలు సభనే చంపుకొన్నారని వ్రాయుటయుఁ గడుంగడు శోచనీయము. మఱియు నేలూరుబ్రాహ్మణసభ యేదో చేసినదనుచు బ్రాహ్మణుల నందఱను దూషించుచు బుద్ధిజాడ్యజనితోన్మాదముల్ శ్రోత్రియుల్ వివేకభ్రష్టసంపాతముల్ మొదలగు నప్రస్తుతప్రవాఁత లసంబద్ధపు టుపమానాద్యలంకారములతోను నుదాహరణలతోను బ్రకటించినారు. సదరు వ్రాఁతలు సద్విమర్శన నతిక్రమించి (Exceeded the limits of a fair and bona-fide comment) ఉన్నందునను mis-under-standing of facts (విషయము సరిగాఁ దెలిసికొనమిని మీరు 4-7-39 తేదీ యాంధ్రపత్రికలో శాస్త్రం శస్త్రమను శీర్షికక్రిందఁ బ్రకటించిన సంపాదకీయమును withdraw చేసికొనని యెడల మీపై నవసరమగు చర్య తీసికొనఁబడునని యేతన్మూలముగాఁ దెలియఁజేయుట యైనది.

సనాతనపక్షీయ విద్యార్థి వాగ్వర్ధినీపరిషన్నిర్మాణము

శ్రీ శ్రీ జగద్గురుపుష్పగిరి సంస్థాన గీర్వాణకళాశాలా న్యాయశాస్త్రవిద్యార్థి,
బొడ్డుపల్లి నరసింహశర్మ - రెంటపాళ్ళయగ్రహారము.

శ్రీమత్పరమహంసపరివ్రాజకాచార్యవర్యేత్యా ద్యనేకబిరుదాంకిత యమనియమాసన ప్రాణాయామప్రత్యాహారధ్యానధారణాసమాధ్యష్టాంగయోగనిష్ఠాగరిష్ఠ శ్రీ శ్రీ జగద్గురు పుష్పగిరిపీఠాధ్యక్ష శ్రీమదభినవోద్దండ విద్యానృసింహభారతీభగవత్పాదుల యాజ్ఞానుసారముగాఁ దత్పాఠశాలాంతర్విద్యార్థిబృందముచే నీప్రమాధి సం॥ అధికశ్రావణ శుక్లప్రతిపదిందువాసరమునాఁడు మంగళాచరణపూర్వకముగా శ్రీసనాతనపక్షీయ విద్యార్థివాగ్వర్ధినీపరిషత్తను పేరుతో నొకసంస్థ యేర్పఱుపఁబడినది. ఈసభయందు విద్యార్థులలోనే తాత్కాలికముగా నిద్దఱు కార్యదర్శ్యధ్యక్షులుగా నెన్నుకొనఁబడుదురు. ఇతరవిద్యార్థులును వారి నిబంధనానుసారముగా సనాతనధర్మమును గుఱించి తమకుఁ దెలిసినంతలో సయుక్తికముగా ధర్మబద్ధముగా నిలుచుండి యుపన్యసింపవచ్చును. పిమ్మట మంగళాంతముగా నధ్యక్షోపన్యాసపూర్వకముగా సభ ముగియుచుండును. మఱియు నీసభయందు సంస్కృతాంధ్రభాషలలో నన్యతరభాషాగ్రహణము చేతనే యుపన్యాసాది సర్వవ్యవహారములును జరుపఁబడుచుండును. మఱియు నీసమావేశము ప్రతిశుక్ల ప్రతిపద్దివసమున జరుగుచుండును. ఇదియే యేతత్పరిషన్నిబంధనము.

విద్యాపోషకమహాశయులారా!

విద్య కధీతిబోధాచరణప్రచారములచే నవస్థాచతుష్టయ మేర్పడినది. ప్రాచీనసంప్రదాయానుసారముగా సనాతనవిద్యాప్రచారముగల పాఠశాలలలోనుండు విద్యార్థులచే నధీతిబోధలతోపాటాచరణ యనునదియు సాధ్యమైనంతవఱకు నెఱవేర్పఁబడుచు నేయున్నది. అవశిష్టమగు భావిదశాంతేరావశ్యకమగు ప్రచారమనునది విద్యమానస్థితిలో

నంత యావశ్యకము గాకపోయినను నదృష్టము చక్కగా నుండిన నేఁడు విద్యార్థి రేపుపండితుఁడు గాన నకృతపరిచయప్రచారుఁడగుటచే నేసభలోనైన నుపన్యాసాదులఁ జెప్పవలసివచ్చినచో సరిగాఁ జెప్పుదునో చెప్పలేనో యను సంశయముచే గ్రస్తహృదయుఁడై పిమ్మట స్ఖాలిత్యాది దోషగ్రస్తవాగ్ధోరణితో నొకటిరెండువిషయములు చెప్పినను జివరకు బరిహాసపాత్రుఁడే యగునుగానఁ బ్రతిదానికిని నభ్యాసమనునది గొప్ప బలమై యొప్పారుచుండుటంజేసి విద్యాభ్యాసముతోపాటనధ్యయనదివసములలో విద్యార్థులు తమలోఁ దా ముపన్యాసాదిరూపమునఁ బ్రచారమునుగుఱించి కొంత యభ్యాసము చేయుచుండిన నుత్తరకాలీనపరాభవాదులకు దూరులగుచు విశ్వజనశశ్వత్సంసేవ్యమానమూర్తులై విలసిల్లెదరుగానఁ బ్రతిపాఠశాలాధ్యక్షులును దమతమ విద్యాశాలలలో విద్యాప్రచారాభ్యాససంస్థ నొకదాని నేర్పఱచి విద్యార్థులచే నిబంధనపూర్వకముగాఁ బ్రచారాభ్యాసము చేయించవలసినదిగాఁ గోరుచున్నాను. యత్నే కృతే యది నసిధ్యతి కోఽత్ర దోషః. ఇతి శమ్.

—• విద్యారణ్యులు •—

(గాడేపల్లి వీరరాఘవశాస్త్రిగారు. గద్వాలసంస్థానపండితులు)

క. విద్యారణ్యంబుల ననవద్యంబగు కల్పతరువువలె జ్ఞానవిభా
ఖద్యోతుఁడైన మన శ్రీవిద్యారణ్యగురు నెంతు విడువనిభక్తిన్.

శా. లీలాశంకరదేశికప్రభుపదాలీఢాచ్ఛశిష్యాళిలో
హేలాప్రక్రియతోఁ దరంబులు పదిల్లేగెన్. మతేకాదశ
ప్రాలంబస్థితి రుద్రసంజ్ఞగొని విద్యద్వైదికాద్వైతభా
ష్యాలంకార మొనర్చె భారతికి విద్యారణ్యరూపంబునన్. 2

సీ. విసుగుదాల్పక చతుర్వేదభాష్యంబులు
తూచాలు విడువ కందుకొని వ్రాసె.
ఉపనిషత్సూత్రగీతోత్తమభాష్యముల్
సామరస్యంబున సంస్పృజించె.
ప్రతిభటులే పటూపంచలై యటు పాఱ
వాదోపవాదముల్ పాదుకొలిపె
ఆనందపదవి విద్యానగరంబని
వితతసామ్రాజ్యంబు వెలయఁజేసె.
స్వీయసాచివ్యపాండిత్యసిద్ధయోగ
మహిమ విద్యానగరము సామ్రాజ్య రమగ

సర్వశక్తులు దాల్ప నాశీర్వదించె.
కేవలుఁడె మాధవాచార్యుఁ డే వచింప ? 3

సీ. దుర్గమారణ్య(శుతులకు మహాభాష్య
ఘంటాపథంబులు గడలుకొల్పె
దరి దోఁపనీని ప్రస్థానత్రయమునకు
తోలఁగక చేర్పు బాటలు ఘటించె.
చొరరాని దుర్మతగురుకాననములలో
దారిఁ జూపఁ జతుష్పథములు దిద్దె.
దుస్తర భవవార్ధి నిస్తరింపఁగఁజేయ
శిష్యుల నెల్ల దేశికత కునిచె.
వివిధవిద్యామహారణ్యవీథులందు
భావవైచిత్రి జ్ఞానదీపము లమర్చె
అట్టి గురుల విద్యారణ్యు లనుటఁ జూడ
నిజమనరు లోకు లనుమాట నిజము నిజము. 4

జానపాటి వాయునందన స్తవము

(దండెంరాజు కేశవరావుగారు.)

ఉ. శ్రీరఘురామపాదయుగసేవలఁజేసి యనన్యభక్తి సం
పూరితమూర్తివై భువనపూజ్యతగన్న మహానుభావ ! ఆ
తేజియుఁజూడరాని భవదీయమహోజ్జ్వల బ్రహ్మతేజ మ
య్యారె ! సహస్రభానునిభమౌచు వెలుంగఁగసాగె. నీకు జో
హారులు జానపాటినగరాలయ ! పావన ! వాయునందనా !

ఉ ఆశతయోజనాయత మహాంబుధిఁ గాలువరీతి దాఁటి భూ
మీసుత శోకమార్చిన సమీరకుమార ! భవత్పదాబ్జముల్
దాసుఁడనౌచుఁ బట్టితిని. దారుణదుఃఖసముద్ర మిద్ది. నీ
వీసుతునిన్ దయామతి నిఁకెట్టులనైనను దాటఁజేయు మ
య్యా ! సురసంఘవంద్యచరణాంబుజ ! పావన ! వాయునందనా !

మ. అనిలో నీదు భయంక(రంబయిన)బాహాదండసంరంభముల్
కనకాద్రిప్రభమౌ భూరిగాత్రము మహోగ్రంబైన వాలాగ్రముల్

కని బ్రహ్మాదులు తల్లడిల్లరె ! అహో ! కాకుత్స్థభక్తాగ్రణీ !
దనుజధ్వంసక ! జానపాటి నగరేంద్రా ! అంజనానందనా !

ఉ. భండనపాండితిం గనిన బాహువులన్ ముకుళించి భక్తితో
దండముఁబెట్టుచున్ నిలిచి దాశరథిన్ (మది నిల్పి సంతతా)
ఖండవిభాసురం(బయిన కన్నుగవ న్న)రమోడ్చి యిట్లను
ద్దండతపంబులో మునిఁగి తాండవమాడెడు స్వామి వీవె నా
అండవు జానపాటినగరాలయ ! పావన ! వాయునందనా !

తే. గీ. అంజనాపుత్ర ! వీర ! సీతార్తిహరణ !
కపికులేశ్వర ! అక్షాంతకా ! మహాత్మ !
ధీర ! లంకాభయంకర ! దివ్యమూర్తి !
వందనంబులు శ్రీజానపాటిహనుమ !

—♦ పత్రికాధిపతులకుఁ బ్రబోధము. ♦—

(కవిసార్వభౌమ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు)

మనదేశమం దిపు డనేకాంధ్రపత్రికలు పుట్టినవి. పుట్టు చున్నవి. పుట్ట నున్నవి. అందుఁ గొన్ని మాసపత్రికలుఁ గొన్నిపక్షపత్రికలుఁ గొన్నివారపత్రికలుఁ గొన్నిదిన పత్రికలు నైయున్నవి. ఈపత్రికలలోఁ గొన్ని తక్కఁ దక్కిన వన్నియును గ్రామ్య భాషను భూషణముగా శిరసావహించు చున్నవి. వృత్తాంతపత్రిక లెట్లున్న నుండవచ్చు ననుకొందము. భాషాపోషణము చేయఁగలమాసపత్రికలుగూడ నీచాతినీచ మయిన గ్రామ్యమున భాషించుచుండుట కరము విచారకరము. వృత్తాంతపత్రికయైనను నాంధ్ర పత్రిక తక్కినపత్రికలవలెఁ దఱచుగా గ్రామ్య ముపయోగింపకుండుటకుఁ గొంత సంతసింప నైయున్నది. ఏమి యిట్టియపవిత్రభాషను వాడుచున్నారని పత్రికాధి పతుల నడిగిన వారు ... విషయ...ము సుబోధకమనియు వ్యవహారభాష గావున జన సామాన్యమునకు సులభగ్రాహ్యమనియు సమాధానము చెప్పు చున్నారు. అస్మదాదు లిసమాధానమున సంతుష్టులు గారు. గ్రామ్య మెప్పటికిని సుబోధకము గాదు. అది నియమములేనిది. గంజాముమాటలు రాజమహేంద్రవరమునకు రాజమహేంద్రవరము మాటలు బెజవాడకు బెజవాడ మాటలు నెల్లూరికి నెల్లూరిమాటలు బల్లారికి బల్లారిమాటలు మఱియొకచోటికిని దెలియఁబడవు. ... గ్రాంధికభాష సర్వదేశములందును సమా నము. అది సులభశైలిని వ్రాసినచో విషయము సర్వదేశముల వారికిని సుబోధకము కాక మానదు. గ్రామ్యభాషకన్న సులభముగా బోధయగును. పద్యములోని నియమము గద్యములో నుండనక్కఱలేదు. మఱియును సుబోధకము గావలయు ననుచోఁ జిన్న చిన్నమాటలు చేర్చి వాక్యాంతములందలి సంధులు విడునట్లు చేసి వ్రాసినచో నెంతయో మనోహరముగా నుండి సర్వజనసుబోధక మగు ననుట నిర్వివాదాంశము. నీచులు

సంభాషించుచున్నప్పుడును హాస్యము చెప్పునప్పుడు నెప్పుడైన నించుకపాలోచిత గ్రామ్యము వ్రాసిన నది యంతదోషముగాఁ బరిగణింపఁబడదు. ఇట్లుచేయక సర్వత్ర గ్రామ్యము వాడుట గ్రాంథిక భాషాపరిచయము లేమింజేసియే యనుట తెల్లంబ. వీ రుపయోగించుమాటలు చిన్నతనమునుండియు నభ్యాసమైనవి గనుక నోటికి వచ్చినట్లు చేతితో వ్రాయుటయే. ఇందుఁ గష్టము లేదు. చక్కనిభాష వ్రాయవలయునన్నఁ బదిదినములు కృషిచేయ వలసివచ్చును. అట్టి స్వల్పకష్టమునకుఁ బ్రాలుమాలి యిది తగదని చెప్పువారు లేకుండుట చేతను రాజశాసనము లేమింజేసియు నట్టి నీచకార్యమున కిప్పటివారు దిగిరనుట నిశ్చయము. స్నానసంధ్యాద్యనుష్ఠానము లక్కఱ లేదు, యజ్ఞోపవీత మక్కఱలేదు. మడి యక్కఱలేదని చెప్పినవాఁడు తమకు దేవుఁడని యించుకశ్రమ కోర్వఁజాలక కొందఱు జనులు వర్ణభ్రష్టులై పోవునట్లే యీగ్రామ్య భాషావాదమును బ్రబలినది. ఇది కాలమహత్త్వము గాని మఱియొకటి గాదు. ఈమహత్త్వమువలననే కొందఱు గ్రామ్యాచార్యులు బయలుదేఱి యిది యేమో జగదుపకారమని పెద్దయుపన్యాసము లిచ్చి గ్రామ్యమును బ్రతిష్ఠించి లోకము నుద్ధరింతు మని చెప్పుచున్నారు. వారే మనపత్రికాధిపతులవ్రాఁతలకును మూలపురుషులై కార్యకారణ మగుచున్నారు. ప్రతిపురుషుఁడును వారిమాటలు విశ్వసించి మోసపోవుచున్నాఁడు. వారు చెప్పునవి శాస్త్రీయములు కావు. చేతగానిమూర్ఖులు తాలమీఁదఁ జెక్కిన యక్షరములును బుస్తకములలో గీచినగీతలును దగినప్రమాణములు గావని తెలిసికొన వలసి యున్నది. కావున నోపత్రికాధిపతులారా! కవులారా! నే నిట్లు చెప్పితి నని నన్ను మీరు గర్హింపక కొంచెము కృషిచేసి భాషాజ్ఞానముగలిగించుకొని మీమీ పత్రికలు సలక్షణభాషతోఁ బ్రవర్తిల్లఁ జేయుదురుగాక యనియు నెల్లిపాటలు నెంకి పాటలు మొదలగువానిలో సభ్యత లేదుగావున నట్టివి విడనాడుదురనియుఁ 'దల్లికి మొగుడు' 'పొట్టపొగలుటపాకాయ' యనునట్టిగ్రంథములు రచింపకుందురు గాకయనియు బోధించుచు మీకుఁ బరమేశ్వరుఁడు భాషావిషయమై సదభిప్రాయము గలిగించుఁగాక యని కోరుచున్నాను.

—♦ గద్వాల భాషాస్థితి ♦—

(గాడేపల్లి వీరరాఘవశాస్త్రిగారు. గద్వాల సంస్థానపండితులు)

సీ. కని చూచుకొనిన ప్రేమను మాని విధిదప్పి
    పగిన రాజనరేంద్రు మఱచి
పుట్టువుసుఖమైన బోత్తిగాఁ దలఁపక
    చను మన్మసిద్ధి యొగ్గును సహించి
బిడ్డ యెట్లనక పెఁగొడ్డుతనం బూను
    కొండవీడొడయల కొద భరించి
కటికిగుండియ దాల్చి కదలిన కర్ణాట
    కృష్ణరాణ్మణిని విస్మృతిని జొనిపి

క్షోభింపవు. అలంకారముల యుచితత్వము లేనిచోఁ గంఠమున మేఖలను నితంబమున ముత్యాలహారమును బెట్టినట్లుండుననియుఁ గుణముల యుచితత్వముండనిచోఁ బ్రణతుని గరిచినట్లును శత్రువును గరుణించినట్లు నుండునని క్షేమేంద్రుఁడు వ్రాసియున్నాఁడు.

ఇట్టి యౌచిత్యమును జక్కఁగాఁ గాపాడిన సంస్కృతమహాకవులలోఁ గాళిదాసాగ్రగణ్యుఁడు.

ఆంధ్రవాఙ్మయమునందుఁ బేరెన్నిక కెక్కిన కావ్యములలో నీ యౌచిత్యమే మనకుఁ దఱచు గనుపట్టుచుండును. పూర్వాంధ్రకవులే కాక యాధునికకవులలోఁ గూడ దీనిని గాపాడినవారు చాలమంది కలరు. అట్టివారి కావ్యములే నిత్యనూతనములై బహువిధములుగాఁ బ్రచారమునంది యక్షరకీర్తి నార్జించుకొనఁగలుగును.

ఆంధ్రసారస్వతము ననేకరీతులుగా మనము పోషింపఁజూచుచున్నారము. ఎవరేవాదమును లేవఁదీసినను నెవరేమతము నెలకొల్పఁ బ్రయత్నించినను నవన్నియుఁ భాషాభ్యుదయమునకే కారణములు. ప్రాచీనయుగములో కంటె నేఁడు వాఙ్మయాభివృద్ధికిఁ బెక్కుమార్గము లేర్పఱుచుకొంటిమి. గద్యవాఙ్మయమును వ్యాపకము చేయుచున్నారము. పత్రికలు నడపుచు విదేశీయసాహిత్యతత్త్వమును గొంతవఱకు దేశీయసోదరులకు బోధించుచున్నాము. పూర్వము లేని నవలావాఙ్మయమును మంచిప్రచారములోనికిఁ దెచ్చినాము. బోధనపద్ధతులలోను విద్యావిధానములోను గొప్పమార్పు కలుగఁజేసినారము. భాషను సర్వతోముఖముగా వ్యాపింపఁజేయవలయునని వ్యావహారికవాదము నొకటి లేవదీసినారము. వాఙ్మయోద్ధరణమునకు మనశక్తికొలఁది లోపము లేకుండఁ బాటుపడుచున్నాము. ఈ ప్రయత్నములలో నౌచిత్యానౌచిత్యములు మాత్రము మనము తెప్పగా బరిశీలింపవలసియున్నవి. ఆపరిశీలనము కలిగినప్పుడుగాని మన వాఙ్మయ మభివృద్ధినొందుచున్నదని యభిజ్ఞులకుఁ దృప్తిగా నుండనేరదు.

—♦ ద్రోణుఁడు ♦—

([illegible] సూర్యనారాయణశాస్త్రిగారు)

భరద్వాజుండను మహర్షి గంగాద్వారమునఁ దపమాచరించుచు నొకనాఁడు ... జలక్రీడాడు ఘృతాచియను నప్సరసఁ [illegible] సౌందర్యమునకు [illegible] చూచి [illegible]. నందుచే [illegible] ... [illegible] సంగ్రహించిన [illegible] నందుండి యాతఁడు ద్రోణుఁడు ... జనించె [illegible].

[illegible] పెండ్యాల సుబ్రహ్మణ్య శాస్త్రిగారు [illegible] వ్రాసియున్నారు.

ఆ కాలమున ద్రోణుఁడు [illegible] దని [illegible] లేము. [illegible] [illegible] లేదు. [illegible] లేము. [illegible] [illegible] సందియ మేమి [illegible] మవివేకము. [illegible] నంకీర్ణ [illegible] లతని [illegible] భారత

... ద్రుపదుఁడును భారద్వాజుఁడును బరస్పరస్నేహముతో .. సకలశాస్త్రములం జదివి ... రి ... ద్రోణుం డగ్నివేశుండను మునివలన ... ధనుర్విద్య ... పరశురామునికడ ... దివ్యాస్త్రములు గ్రహించి ... శస్త్రగురుండని ఖ్యాతివడసి కృపిని వివాహమై యామెయం దశ్వత్థామం గని దారిద్ర్యబాధ ... మిత్రుండగు ద్రుపదుఁడు సత్కారము చేయునను గంపెఁడాసతో ... దర్శింప నతఁడు రాజ్యాధికార మత్తతచే నవమానించెను. ద్రోణుం డాకారణమువలన ద్రుపదు ... సాధింపఁదలంచెను. కాని ... సాధించుట సామాన్యముగాదు ... దరిద్రబ్రాహ్మణుండ నది యెట్లు శిక్షించును? ... హస్తిపురి కరిగి కురుపాండవుల కస్త్ర ... విద్య ... ధనుర్వేదల నేర్పి ... గురుదక్షిణగా .. ద్రుపదుం గట్టితెప్పించి తన యవమానముం దీరుచుకొనెను ... కురుపాంచాలురకు జరిగిన సంధివలనఁ గురురాజ్యమునకు సంక్రమించిన మాకందిరాజ్యమునకు నాశ్వత్థామ పాంచాలరాజ్యములో నర్ధభాగ ... మునకు రాజయ్యెను.

.. శాస్త్రిగారు ద్రుపదద్రోణుల విరోధమే యుద్ధమునకు ముఖ్యకారణమైన దని వ్రాసియున్నారు.

... వృష్టతాడనా ద్దంతభంగకి ... ద్రోణునకు ధృతరాష్ట్రదుర్యోధనులు ... పాండవులకుఁ జేయుచున్న యపకారము లెంతమాత్ర మిష్టములేదు. కాని ... ధృతరాష్ట్రు నాశ్రయించుకొనియున్న కారణముచే భీష్మునితో పాటు ... కురుపక్షమున యుద్ధము చేయక తప్పినదికాదు. ... పాండవులతో ... ద్వేషము తగదనియు వారు బలవంతు లనియు ... దుర్యోధనునకు హితోపదేశము చేసెను. ... సంధిసేయుటకై ... తన రాజ్యమిచ్చుటకుఁ గూడ సంసిద్ధుఁడయ్యెను ... పాండవులకు జయము నిశ్చయమని... త్రికరణశుద్ధిగాఁ దెలిసియు స్వామిహితార్థము ... చాపమునకుఁ దగెంచి... కుమారునితోఁ గృపునితో ... యుద్ధమునకు సంసిద్ధుఁడయ్యెను. భీష్ముఁ డాధిపత్యమువహించిన పదిదినములలో నతనికిఁ గుడిభుజముగా నిలిచి . పాండవప్రతాపము దూలించెను. భీష్మువధానంతరము .. సైన్యాధిపత్యమున నభిషేకింపఁబడి ... యుద్ధము చేయుటచేఁ బాండవు లనుభవించిన కష్టములకు మితిలేదు. సైన్యాధిపత్య మవలంబించునపుడు దుర్యోధనునకు ధర్మజుం బట్టియిచ్చెదనని యతఁడు వాగ్దానము చేసియున్నాఁడు ... పద్మవ్యూహమును బన్ని ... నిలచెను. అమానుషమైన యావ్యూహముఁ గని పాండవయోధు లందఱు దిక్కుమొగములతోఁ జూచుచు నూరకుండిరి ... శస్త్రప్రయోగదక్షుఁడు, దివ్యాస్త్రవేది. ... [illegible] ... దుర్యోధను [illegible] గకా ... పక్షపాతబుద్ధిచే ... ద్రోణుఁడు [illegible] ... దూషించెను ... [illegible] ... పోరఁబడంగిరి. ... కర్ణుఁడు గూడఁ [illegible] ... [illegible] ... ధార్తరాష్ట్ర [illegible] బలము చే [illegible] ... [illegible] శస్త్రములను [illegible] ... [illegible] ... [illegible] చేయించి తుదకు [illegible] యతనిం జంపించెను. [illegible]

గానము విన్నఁ జూచినను గల్గెడి నా మది నెం) తొ సంతసం.
(బే నివి యన్నియుఁ మఱచి యెట్టుల నుందును ంా కుమారకా !)

తే. నిరుపమానంబు చక్కని నీదురూపు
మఱతమన్నను నొకవేళ మఱపురాదు
ప్రకృతజన్మమున (నె కాక భావి) జన్మ
మునను గుణములపేటిక ! తనయ ! విజయ !

క. అన్నము తినువేళల నా
కన్నము పెట్టంగరావె యక్కా ! యనుచుఁ
దిన్నఁగ భారతిఁ బిలిచెదు.
నిన్నటిసుత పిలువ (వేల నీ వో) విజయా !

తే. నీదు నన్నలు నక్కలు నీదు తల్లి
నీదు పెదతండ్రి యెంతయో నిన్నుఁగూర్చి
తలలు మోదుక యెన్నెన్నొ తలఁచుకొనుచు
ఏడ్చుచున్నారు. లోదార్ప వేల విజయ !

తే. భాషికపుఁబొట్లు పెట్టుక పరఁగు నయన
ముకుళములతోడ దేవరముందు నీవు
కూరుచుండుచుఁ బద్యముల్ గొణుగునాటి
చిఱునగవు నాదు మదిఁ జేరి చీల్చుఁ దనయ !

ఉ. నాలుగువత్సరాల్ నిను మనంబున నుం(డెడి నిండుప్రేమతో
బాలక ! ఏవిధంపుఁ బొరపాటును గల్గకయుండురీతిగ(ఁ)
పాలనఁ జేసియుం దుదకుఁ బాపపు మృత్యువుపాలు సేసి యీ
లీల మనఁ విధించెను విరించనుఁ డే) మని దూఱుదుం గటా ?

తే. ఉండు విజయాంధ్ర ! రవిసోము లుండుదాఁక
అరిగి వైకుంఠమునను బ్రహ్మమునను.
నీదునాత్మకు సంతృప్తి నిత్య మీయ
దండ మర్పించుచుందు గదాధరునకు.

ఈమాటలు నేనే విన్నాను. ఇంతటితో సరిపోలేదు. విన్నారూ? తరువాత నది కాఁపురానకు వెళ్లెడివఱకు సొమ్ములే పెట్టక తల్లిదండ్రులవియన్నియు భూస్థాపితముచేసి యత్తవారియింటికిఁ బోవునపుడు తీసియిచ్చి పంపినారు. వారు పెండ్లి కష్టాలుచేసినారఁట. నాఁటి కది పెరిఁగి కొంపమీఁదికి వచ్చెడి వఱకు నున్న సొమ్ములును గొంత పొలముకూడ నమ్మి ఋణదాతల కిచ్చి యిల్లు దక్కించుకొన్నారఁట. నిరుడు మాతమ్ముని పెండ్లికి నేను మావాండ్రయూరికిఁ బోయిన నది నన్నుఁజూచి కౌఁగిలించుకొని తనగోడంతయుఁ జెప్పి చెప్పి యేడ్చినది. మీరన్నట్లు సొమ్ములపిచ్చి యన్నివిధాల నష్టకమే. మొదటినుండియు నేమియు లేని నాబోటమ్మ కేచిక్కును లేదు. ఇన్నివిధాలచిక్కులు కలుగుచుండినను యువతులకు జ్ఞానలేశము కలుగుచున్నదేమో చూడుఁడు. మొన్న మొన్న నేకా యావీధి కోమటిపిల్లను మూఁడేండ్లదాని నెత్తుకొనిపోయి దాని మెడలిసొమ్ములు హరించి గొంతు పిసికి బావిలోఁబడవేసినారని మనయూరెల్ల నాగుబ్బుగాఁ జెప్పుకొన్నారు? ఒకచోట నిట్లు జరిగినదని రెండవవారెవరైనను మానినారా? ఆమాటలు పట్టికల్ల. పసిపిల్లలకు సొమ్ములుపెట్టుట చూడఁగా వారియొంటికిఁ దాళ్ళుమల నంటఁగట్టుటవంటిదికాని మఱియొకట కాదు. ఒక పిల్లలసంగతియే కాదు. మనవంటివాండ్రకుఁగూడ నిది ప్రాణహానికరమే. మొన్న చెన్నపురనొకయంగన సొమ్ములు ధరించి బహిర్భూమికిఁబోయినదనియు నెవరో వెనుకనుండి వచ్చి ముసుకువేసి గొంతు కోసి వెయ్యిరూపాయల సొమ్ము లెత్తుకొనిపోయినారనియు మన మందఱము విన్నదేకదా! పట్టపగలిట్టిపనులు జరుగుచున్నవి.

జ:- ఊరిబైటికేఁబోయిన సమాచార మిట్లుంచుఁడు. క్రిందటి నెలలోఁ గొటూరలో నొక గృహస్థు తన బంధువుల నెవరినో రైలుకుఁబంపుటకు రాత్రి 2 జాములపుడు జీతగానిని గావలియుంచి యింటిలోఁ బెండ్లాము పిల్లలను వదలిపోయి మరల వచ్చువఱకు నేమిజరిగినదో విన్నారా? ఆజీతగాఁడుముండకొడుకు వాండ్ర యింటిలో నెన్నియేండ్లనుండియో నమ్మకముగ నున్నాఁడఁట. అమ్మా! తలుపు తీయుండని పిలిచి యామె తలుపు తీయఁగానే పట్టుకొని నోటిలో గుడ్డలు తుఱిమి కొడవలితో గొంతు కోసి యొంటనున్న వస్తువులన్నియు నొలిచి తన యింటిపెరటిలోఁ బాఁతిపెట్టివచ్చి యజమానుఁడు వచ్చువఱకుఁ దలుపుదిసికొని లోపలఁగూర్చున్నాఁడఁట. ఆయన వచ్చి పిలువఁగనే యాకొడవలితోనే యేమఱుపాటున నాతనిగొంతుకోసి తన మొదలిమీఁదఁ గొన్ని దెబ్బలు కొట్టుకొని నోటిలో గుడ్డలుకుక్కుకొని తన్నితరులు కట్టివేసినట్లుగాఁ గట్టికొని పడియున్నాఁడఁట. పిల్లల నిద్దఱిని మాత్రము చంపలేదు. తెల్లవాఱి వారు వీరుఁ జూచి యీఘోరము పోలీసు వారికిఁ జెప్పిరి. కాఁపుఁ గరణముఁ బిన్నపెద్ద పోగై జీతగాని దెబ్బలుఁ గట్లుఁజూచి యితరులు వేసినవి కావని సంశయించి పరీక్షించి బెదరించువఱకుఁ బాపము దాఁచలేక తానే యొనరించితినని యొప్పు

కాని సొమ్ము లిచ్చినాఁడఁట. తరువాత వాని కురిశిక్ష యయినది. ఏమైననేమి? సొమ్ములేకదమ్మా రెండుప్రాణములుఁ దీయించినవి? మనవాండ్ర కేనాఁటిమాట లానాఁటితోనే చెల్లు ఈసంగతు లెవరు వినలేదు? ఆడవాండ్రది వక్కబుద్ధి. అప్పుడుమాత్ర మనుకొనుటయుఁ గొంచెము సేపటి కెల్ల నల్ల యెప్పటాటే.

కృః- మీరన్నమాట లన్నియు నిజములే. తంగేడుపూచిన చందమున బంగరుసొమ్ముల ధరించి రింగురింగున వీథులం దిరుగుచుండు నంగనలం గాంచిన దొంగల మన మ్ముల్ల గలుగు నావేశములే యిట్టి నేరములఁ జేయించుచున్నవనుట కెంతమాత్ర మును సంశయములేదు. వారల కవకాశము కలుగునంతవఱనే మనప్రాణములు దక్కుచుండును. ఇంతకును మనము విద్యావిహీనలమగుటచేతనే మన స్త్రీమి తత్వము కొఱవడి యెఱఁగిన యంశములందును బుద్ధి నిలువరింపఁజాలక పలవ రించుచున్నాము.

జః- అన్నియుఁ దీసికొనివచ్చి నీ వాచదువుకే ముడిపెట్టెదవే? నీమాట లన్నియుఁ జోద్యముగానుండును. అన్నియు నెఱిఁగిన సంగతులే కాని విన్నకొలఁది విన బుద్ధిగామాత్ర ముండుచున్నది? ఇన్నిమాటలు విన్నను నిజములని తెలిసికొన్నను మనము బుద్ధులు మార్చుకొనఁగలమాయని నాకు సంశయముగా నున్నది.

కృః- ఒకనాఁడే మన యాచారములును గోర్కులును మార్చుటకు మనవశము కాదు. రాయఁగా రాయఁగా బండైన నరుగునని మీరన్నట్లు కాలము జరిగినకొలఁది నిట్టిమాటలు వినఁగా వినఁగా గొంచెముకొంచెముగా సంఘమున దూఱి బలపడి మార్పుగలిగించుననుట కెంతమాత్రమును సంశయములేదు. మన యవ్వలనాఁటి మాటలు మన కిప్పుడు వింతగొల్పునట్లు మన మనుమలనాఁటి కిప్పటి యాచార ములును వింతగఁ దోఁపకమానవు.

జః- సరే కాని మన యాడవారి నడవడిని గుఱించి యింకేమైన నీవు చెప్పఁగలిగినఁ జెప్పు. విన బుద్ధిగానున్నది.

కృః- మన యుపన్యాసమంజరినుండి స్త్రీజనస్వభావములం గూర్చి కొంచెము చది వెదను. వినుఁడు.

"స్త్రీజనులకు సామాన్యముగ స్వాతిశయ మధికము. సాటివారిలో నెవరికిని లేని విలువగల పదార్థములును దూరదేశపదార్థములును గలవని కొందఱికిని జక్కదన మధికము కలదని మఱికొందఱికిని నే నధికవ్రతముల నాచరించితినని యింకొకరికిని బనులెల్ల బాగుగ నొనర్పఁగలనని వేఱొకరికిని భర్త యను రాగము కలదని మఱియొకరికిని దన యాచారము మంచిదనియు నితరులకంటె పత్యధికురాలననియు నిట్లే పెక్కండ్రకు గర్వముండును. ఇట్టి స్వల్పవిషయ ముల గర్వపడుచు నొరుల నెత్తిపొడుచుచుందురు. తమ కావశ్యకమగు దైవభ క్తియుఁ బాతివ్రత్యము నారోగ్యసాధనములుఁ బెంపుసేయ గమనింపక పరుల

దోషముల నెన్నుచు సోమరితన మలవడ నింటిపనుల నొనరింపఁగలిగియు నొరులచేఁ జేయింపఁగోరుచుందురు. తా మిచ్ఛయించు సొమ్ములు చీరెలు మొదలగు పదార్థము లమరుపఱుప నారాటముకలిగి రేయింబవలుఁ దదేకచింతతోఁ దమ స్థితిగతుల విచారింపక ఋణముపడినప్పు డెల్లఁ దమ పతులం బీడించుచుందురు. అవి లభించుట కెడమైనఁ గోలేదని మిగుల విసుగుదలగలవారలై దానిం దమ పసిపిల్లలపైఁ బ్రసరింపఁజేయుచు వారిం గసరికొట్టుచు విచారముతోఁ గాలము గడపుచుందురు. ఇట్టి దురభ్యాసములకు లోఁబడనియంత మనోబలముగల యబల లెక్కుడనైన నొక్క రుండం బోలును గాని లెక్కకు మీఱినవారలు లేరు. అట్టివారు తమకు ముఖ్యములగు గృహపారిశుద్ధ్యముఁ గుటుంబాయవ్యయవిచారణము మాని తమకుఁగల వస్త్రాభరణాదికముల నెఱిఁగినవారికిని నెఱుఁగనివారికిని జూపు తలంపునఁ బేరంటములకును దేవతాదర్శనములకు నుత్సవాదుల వీక్షించుటకును మఱికొన్ని నెపములమీఁద నితరస్థలముల కరుగుటకును గోరుచుందురు. ఇట్టికోరికచే గాంభీర్యము నశించి కొఱఁతల గణించు నభ్యాసము పట్టుపడును. దీనిచేఁ గుటుంబైకమత్యమును బరస్పరము నుండు ప్రేమానుబంధమును నశించి కుటుంబమువారి నెల్లర దుఃఖభాజనుల నొనరించును."

జా:- మన మిచ్చట దినదినము నైదాఱుగురము చేరి యీవిషయములు మాటలాడుచుంటిమి. ఈ సొమ్ములను గుఱించి యేదో యొకనియమము చేసికొనిన బాగుగానుండునట్లున్నది. దీనివల్ల బంగారమువంటి కాఁపురాలు భగ్నములై పోవుచున్నవే.

సీత:- నేను నదే యనవచ్చుచున్నాను. మీరే యన్నారు. చాల బాగుగా నున్నది.

వెంకమ్మ:- నాకు నిష్టమే కాని నామాటలు సాఁగునాయని సంశయించుచున్నాను.

కోటమ్మ: మావార నడిగిచెప్పఁగలను. ముందుగా ననఁజాలను.

వీరమ్మ:- మననగలం బెట్టెల నుంచి యర్థాచితముగ నుండిన నొరు లేమనఁగలరు? అంతయు మనలోనే యున్నది.

పేరమ్మ:- సొమ్ములులేని నావంటమ్మ కీవిచారమే లేదు.

కృ:- ఈవిషయమైన యేర్పాటునకు వ్యతిరేకభావ మెవరికిని లేదు. కాన మన మొక యేర్పాటు చేసికొననగును. మనపిల్లలకును మిత్రవర్గమునకును నుచితమగువఱకుఁ దెలిపి యిట్లు మనవారియం దలవాటగునట్లొనరింపవచ్చును. ఒకసంవత్సర కాలము మన మిట్లు గడపి యందలి గుణాగుణములఁ దెలిసి యొరులకు గురు యగుట సుకరమని నాతలంపు. తెలివికి గుట్టుఁ గలిమికి మట్టు వన్నెదెచ్చునని పెద్ద లందురు. అగపఱచుదానికంటె నధికము కలిగియుండుటయే ననుచున్న

దానికంటె నధిక మెఱిఁగియుండుటయు శ్రేయోదాయకము. మన మిట్టి యెఱిఁగినయంశములే కావున వివాహకాలమందు మన పెద్దలు మంత్రపూతముగా నలంకరించిన శతమానము గాక మెడ నింకొకటియుఁ జీవితమ్ములకును గుణాధిక్యపరిభాగంబున నొకటొకటికంటె నధికాభరణములఁ దాల్చియుండుటయు నవియును నెవరి శక్తి ననుసరించి వారి మనోభీష్టములగు వానిని దాల్పవలెననియు నంతియే మిగులు న ట్లింతమాత్రమును గార్యంబులపట్లఁ గూడఁ దాల్పరాదనియు మనము నిశ్చయింపఁదగియున్నది.

జ: ఇన్ని సొమ్ములుండిన నెన్ని కార్యములైనను జేయించవచ్చును

లం॥ మీరు చెప్పిన పద్ధతి చాల బాగుగానున్నది. నేఁటినుండి మే మందఱము నీమాట మఱవక జరుపఁగలము.

స్వ:- కార్యములు చేయించుటకు సొమ్ములే యవసరము లేదు కాని మన కుటుంబక్షేమార్థము మన మీ పని పూనికతో సాగించి దీనిచేఁ జెడుచున్న పలువురఁ జక్కపఱచుట కింతగ మన మాలోచింపవలసివచ్చినది. ఎవరికివారిది తమ మనంబున నిడికొని యాచరణముచే నొరులకుఁ దార్కాణమగుచు నీప్రశంసవచ్చినపుడు వారిలకు నీయాచారనిరసనము కలుగునట్లు ప్రయత్నించినది యొకలోపమగునని నాతలంపు. ఉన్న సొమ్ము లన్నియు ధరింపుమని మనవారెవరైన మనల బలవంతపఱచిన వీలగునంతవఱకు మన యేర్పాటు వారికి నివేదించి యొప్పింపవలెను. అట్లు చేయఁజాలనివారు వీలువెంటఁ దప్పించుకొనుటయు నుచితమే కాని యిందుకొఱకన్నృతములను మాత్ర మెప్పుడును మనము నుడువరాదు.

[ఈనిశ్చయముచే వీరందఱు నిల్లుకి సం॥ము గడపిరి. వీర లనుదినమును గాశీవారియింటఁ జేర యబలాజనోపయుక్తంబులగు వార్తంబులం జదువుచుఁ దా మున్నతస్థితికి రాఁదగిన విషయంబుల నెఱుంగుచు నెఱింగినదాని ననుగమించుచుఁ గాలముఁ గడపుచుండిరి. కాని యిదియొక సంఘమను నార్భాటము లేక పల్లెటూళ్ళయందలి పురాణకాలక్షేపమున కరుదెంచువారివలెఁ బ్రీతగుచు నభివృద్ధినొందుచుండిరి. ఇట్లు కొంతకాలము జరుగునప్పటి కారాజనగరునఁ జెడనున్న కుటుంబము లొకటిరెండు ముప్పు దప్పించుకొనెను. సతీపతులే కొంతమున నున్నతెలుసి సొమ్ములపిడింపు మానినందున నింతకుముందు పొందుచునుండిన సుగుణము లడుగంటి పరసాలాపము లంకురించి దాంపత్యప్రేమ లలవడి యొకమాన్యము బలపడసాగెను]

తే. భూరిశస్త్రంబు లివ్విధిఁ బొల్పెసంగఁ
బట్టి యమ్మునితల్లజుఁ జుట్టుముట్టి
రుగ్రపావకశిఖలపై కురుకు శలభ
సముదయంబులచాడ్పున సకలసురలు 145

కం. ఘోరాస్త్రయుధములఁ జె
న్నారెడునా సురచయముల హస్తంబులు గాం
ధారకళింగాంధ్రాఖిల
భూరమణులు భీతిఁ దూల మునివిభుఁ డంతన్. 146

వ. సంస్తంభనంబుగావించి మఱియును 147

కం. గర్జించుచు భర్జించుచుఁ బర్జన్యాశ్వాదిలోకపాలుర సురలన్
నిర్జితులఁజేయ రెండవధూర్జటియగు మౌని కోపధూమ్రాత్ముండై.

కం. తనదు తపోమాహాత్మ్యం
బునఁ దగ వేల్పుటయును హుతభుజునకు మధ్యం
బున నుద్భవించె మధుఁడను
దనుజుఁడు వికృతాంగుఁడగుచుఁ దత్క్షణమాత్రన్ 149

సీ. అయుతయోజనదీర్ఘ మసదృశస్థౌల్యంబు
అగుచు భీకరబాహుయుగళ మమర
కడువిశాలంబులై కఱకు గల్గినయట్టి
నూఱుయోజనముల కోఱ లలర
శశి రవిమండలసదృశంబులై మిడుం
గురు లుప్పతిలు మిడిగుడ్లు వెలుఁగ
పుండరీకభవాండభాండంబు నిండార
విపరీతదేహంబు వింతసేయ
భూనభోవ్యాప్త తతమహాద్భుతకఠోర
దీర్ఘజిహ్వోగ్రవక్త్రము తేజరిల్ల
భయద హుంకృతి నినదముల్ పరిఢవిల్ల
మెలఁగె నాదైత్యవరుఁడు దా నలఘుమహిమ 150

వ. మఱియును. 151

సీ. కమనీయముద్గరకలితబాహాయుగంబు
నాకాధిప శరాసనంబుగాఁగ
ఘనదంష్ట్రికాభీలకాంతిపూరంబులు
విద్యుల్లతలునాఁగ వెలయుచుండ
ఘోరహుంకృతిశబ్దవారముల్ భీకర
గర్జితంబులమాడ్కిఁ గడలుకొనఁగ
భూరివక్షంబునఁ బొల్చు చందనచర్చ
ప్రకటసంధ్యారాగ ప్రభఁ జెలంగ
మేచకాభ్రంబుకైవడి మేను మెఱయ
దృష్టి కక్కజమయ్యెడు తేజమునను
భయదహాసంబుఁ జేయుచు భార్గవాఖ్య
మతిని జరియించె నప్పు డమానుషముగ. 152

వ. ఇట్లారక్కసుం డుక్కెక్కి యెక్కుడుమదంబున నిక్కమలజాండభాండంబు వ్రక్కలుసేయం జాలు నిజభుజాదండంబున నయోమయంబైన గదాదండంబు జిఱజిఱం ద్రిప్పుచు నొక్కపెట్ట దిక్కులు పిక్కటిల్ల హుంకరించుచు మహోగ్రంబైన వదనగహ్వరంబు దెఱచి జగజ్జనసంత్రాసకరంబైన దీర్ఘజిహ్వతో నధరపుటంబు నాకుచు భీకరాకారుండై చ్యవనమునీంద్రుని పాదాంభోజంబుల కెరఁగి యో మహాత్మా! నేనేమి చేయవలయు నానతీయవేయని ప్రార్థింప నాతండు క్రోధోద్రిక్తమానసుండై యింద్రాదిబృందారకసందోహంబుల నెల్ల మర్దించి యిందు రమ్ము, నీవు మదీయ తపోనలసంభూతుండ వగుటం జేసి యెయ్యెడ నసాధ్యుండ వగుదువని యాశీర్వదించి పంచిన. 153

కం. జగములు ఘూర్ణిల్లఁగ నిట్లగణితముగ భీకరాట్టహాసంబులు నా
నాగతిఁ జేయుచు నద్దనుజుఁడు నగవైరిపురోగ సురగణంబుల కెదురై..

ఉ. మీఁటి పదాగ్రఘట్టనల మేదిని యల్లలనాడఁగా మహిఁ
తారక లోలి రాల జలదంబులు దూల మహాబ్ధు లన్నియుఁ
మేరలుమీఱుచుం గలఁగ మేరుహిమాద్రులు సంచలింప ది
గ్వారము వేగ వ్రీలిపడ వ్యాళవిభుండు శిరంబు వంపఁగాఁ 155

వ. ఇట్లుగ్రంబుగా నింద్రుపయిం గవిసిన 156

సీ. జంభాసురారి సంస్తంభితభుజుఁడైన
కతన భయోత్పాతకలితుఁ డగుచు
నిర్విణ్ణహృదయుఁడై నిఖిలామరశ్రేణి
చూచి తా నిట్లను. సురవరేణ్యు
లార! ఇమ్మౌనీంద్రు భూరితపోగ్నియం
దుద్భవించిన యిమ్మహోగ్రుఁడైన
ఘనరాక్షసుని దున్మఁగారాదు మన మిష్ట
వరముని స్తంభితకరులమగుట

కాన నిది చూడ సురలకు గడువుకాల
మగుచుఁ జూపట్టె. లేకున్న నక్కటకట!
ఘోర ముత్పాత మిటు లోనఁ గూడు టెట్లు
సంభవించును నీవేళఁ జ్యవనువలన? 157

కం. దీనికి నేమియుపాయంబో నెఱుకుఁడు మీర లింకఁ బూనిక నన వై
శ్వానరముఖు లిట్లని రిందాశ్రీపిఁయుఁజూచి నమ్రతా విహ్వలులై.

తే. దేవ! మన మిష్టముని఻ఁజేరి దీనవృత్తి
శరణుచొచ్చిన నాతండు కరుణఁ గాచు
నిగ్రహానుగ్రహములకు నగ్రకులజుఁ
డెందు దక్షుఁడనఁగ శ్రవణింపమొక్కొ 159

వ. అని యిట్లుపల్కు వారలం గాంచి యిందుఁడు సంతసించి యిట్లను. దిక్పాలు రారా! మీరు కర్జంబ పల్కితిరి కావున నీసమయంబునం దమ్మునితల్లజు పదపల్లవంబుల కెల్లరముం జని నమస్కరించి యీనిరోధంబు మాన్పుకొనుటే యుచితంబుగాని వేఱొండుగాదని చెప్పి కృతనిశ్చయుండై వడవడ వడంకుచు భార్గవాన్వయాంబుధిసుధాకరుఁడగు చ్యవనమునీంద్రుపాలికిం జని తత్పదపుండరీకంబులకు సాష్టాంగదండంబు లాచరించి ముకుళితకరుఁడై మునీంద్రా! భవత్తపోవీర్యంబు నే నెఱుంగక చేలనై సకలాపదలకు భాజనుండనైతి. నిఖిలసురలును సంస్తంభితకరకమలులై దీనత్వంబువాటించియున్నవారు గావున నీయశ్వి (నీదేవత) లు మీ యనుగ్రహాతిశయమున సోమార్హులగుదురుగాక. ఇఁక మదపరాధంబు క్షమించి ప్రసన్నుండవై మాబాహునిరోధంబు మాన్పుమని యనేకవిధంబుల. 160

కం. క్రందుకొని యొక్క పెట్టున
వందనము లొనర్చి దీనవదనంబుల నా
క్రందనముఁ జేయు సురవరు
లందఱ వీక్షించి ముని దయామతి యగుచున్. 161

కం. తడయక తద్భుజముల కే
ర్పడియుండినయట్టి ఘనతర స్తంభన బి
ట్టుడిపి మహాసుర విక్రమ
మడఁగించి విభాసమేతుఁడై వాసవునిన్. 162

తే. చూచి యిట్లని పల్కె ఓసురవరేణ్య!
నేఁడు మొదలుగ నాయాజ్ఞ నిఖిలసురల
కన్న మున్నుగ సోమభాగము నొసంగ
వలయు నశ్వుల కీ వన్న వజ్రి యనియె. 163

తే. ఇంక మీయాజ్ఞ శిరసావహించి యేను
సకల (విబుధులతోపాటు సరిగ) సోమ
భాగ మిచ్చెద వీరికినాఁగ మౌని
వెలసె సంతుష్టి. అంత (ద్యోతలమునందు.) 164

కం. సురదుందుభివాద్యంబులు మొరసెదిశాపూరితముగ. మోదంబున న
ప్సరసలు నృత్యమ్ము (లుచేసిరి నానావిధుల. ఏమిచెప్పుదు నింకన్?

వ. అట్టియెడ. 166

తే. అనఘచారిత్రులగు మును లఖిలభూమి
వల్లభులు నాదిగాఁగల్గు నెల్లజనులు
భూరిసంతోషమునఁ దేలి పొగడి రపుడు
చండమునినైనయట్టి యాచ్యవననాము 167

కం. ఆగమవిధి సురలు హవి
ర్భాగంబులు గొని ప్రమోదభరితు లగుచుఁ దా
రాగోత్రాధిపు నెంతో
బాగుగ దీవించి రెల్లభంగులఁ బ్రేమన్. 168

పట్టుకొని యేమేమియో చేయుచున్నాఁడు కాని యాచేఁతలెల్లఁ దాత్కాలిక మనస్తాపకరము లైనను

ఉ. ఎందును వీఁడు తా నను జయించ యెఱుంగఁడు. నేనుగొన్న యా
సందున కడ్డువచ్చె నది చాలక గూన యొకండు పెట్టె నిం
కందు. ప్రభుత్వపుఁ సభల నయ్యది రెండు విమర్శచేసి యా
సందు నొసంగి నాకు వరుసం దొలఁగించిరి దాన గూనయుఁ

వశమైన యట నేను బహుగ్రాస ముంచుటయు నం దగ్ని పడుచో నానుకొని యున్న యాత్మీయగృహమునకుఁగూడ నపాయము గలుగునను మిషతో

ఉ. వొడ్డిని గడ్డిఁబెట్టెనని ధూర్తతఁ బోయి పిటీషనిచ్చె నీ
ఎడ్డెపిటీషనుల్ తలఁప నేమియొనర్చెడి? ఎన్ని యిచ్చినన్
గడ్డిని దీసివేయుటకుఁ గాఁడు సమర్థుఁడు స్వీయమైన యా
చెడ్డతనంబె బైటఁబడె చింతిలఁగాఁ గలసెం గృతాంతకున్

ఆవొడ్డికిఁ దనయింటిలోనుండి యొకటియు బజారునుండి యొకటియు వాకిళ్ళు రెండు వర్తులుచుండుటయు వీధివాకిలికి వెంకన్న కొన్నిదినములక్రింద గోడపెట్టించెను. మూయఁబడిన యావాకిలికి మూరెఁడెడముగా మూడేండ్లక్రింద వీఁడో వీనితండ్రియో వేని కొంప గోడి కట్టుకొనుటలోనో రాసైన రాతిరోలొకటి పాఁతించిరి. అధీనమైన యావొడ్డిలోని యస్మ ద్యానాయానముల కది యడ్డమై తీసివేయవలసివచ్చుటయు ముప్పదివత్సరములనుండి యది యప్పగిది నున్నదనియు దాని నట నుంచుట పరార్థమే కాని స్వార్థము కాదనియు నెండవేళ నెండతో యందు ధాన్యమును దంచుకొను చుందురనియు నబ్బయుఁ గొడుకును నబద్ధములు చెప్పచుఁ దియవీయకపోయిరి. కుంగుర్తి జానకిరామయ్యాయను రివిన్యూయినస్పెక్టరు చనుదెంచి సత్యమును గ్రహించి సామముచేతనే జరుపుఁడు రోలని నవరింపఁబోవుటయు వీఁడు వీరావేశముతో వచ్చి పదుగుర కుపయోగించు పనిముట్టు పట్టుఁబట్టి తీసివేయఁ బ్రయత్నించు నీయనచేతనే జరిపింపుఁడని గడ్డపాఱ యొకటి నా కడఁ బడవేయుచు

ఉ. కటుకుఁ గాఁబ్రదివ్వె కడు గర్వ్యపుటుర్తిని మామకనవం
శతులు మాపటంచనె అసత్యము నాయదె యైనఁ దప్పకే
శిషుకు నేనె బాన్యుఁడను చెప్పతి నాయదొ వానిదో జగ
చ్చుకువు సాక్ష్యమిచ్చు యమశాసనపుఁ సభ వెయునేటికిన్?

ఈ విధముగా

ఉ. రోలును దీయనంచుఁ దెగ రోఁజియుఁ దీసినవాఁడుపో తుదన్
జాలిగలాఁడు తా నగుట జానకిరామయ దాని జేనేఁడే
వీలగునట్లు తీయుమనె వేఱొక ధీరుఁడె మైన వీనిదౌ
ఆలయమందె త్రోయఁడొకో యాము నణంచుకొనన్ రయంబుగన్.

ఇల్లు గోలు జరిపింపవచ్చిన రివిన్యూయినస్పెక్టరుగారి నయ్యా! చూడుండని దొడ్డిలోని కే నాహ్వానించుటయు నెద్దులు గిద్దులు చాలనున్నవి వచ్చిచూడుఁడని,

ఉ. ఎద్దులు నాకు లేవని యిహీం! పరిహాసముసేసె నీఁడు తా.
నెద్దులు మొద్దులుం దనకు నెన్నిదినంబులు నిల్వఁగల్గె? ఏ
తద్దినమాది యొక్కొకటి తగ్గుటకే మొదలయ్యె ఇంతకే
పెద్దనటంచు గర్వపడి పేర్మివహించినవాఁడొకో యిలన్!

చం. తల యెగఁగట్టి తాను మును పంక్తి యొసంగినయప్పులన్నియున్
బలిమి వసూలుచేసె మఱి పత్రము లొడ్లకు వ్రాయఁజొచ్చె. నెం
దులకొ యిఁకే మహాంధ్యవృత సూఱులసంఖ్యయ మించి వేలలో
పలఁ బడియెన్ ? యిణాం. ఒడిసెను ?ట్టి సలాప్పు గ్రమక్రమంబుగన్.

చం. అ..ల జయించియో మఱియు ..ము వే..వేల్ గసించియో
విరచితసత్త్రబంధుఁడును వేదవిదుండును నై వెలింగియో
పసువు ప్రతిష్ఠ యెల్లెడలఁ బర్వెడినంచనియో నిరంతరం
బురకులువెట్టుచుండుఁ ?గ నూపుచుఁ జేతులు వీఁడహాంతమై

ఇ ట్లెద్దులు లేవని వెక్కిరించుటయే కాక యాదేవాలయమున కరుగుదము గండని యంతకంటెను స్థలములేక తమయింటి కానుకొనియున్న నాయింటిముందటి మూల నేను బెంటఁబోయుచుండుటను జూపుటకుఁగా నచ్చటి కా రివిన్యూయినస్పెక్టరును దోడ్కొని వచ్చెను. మా తండ్రి పినతండ్రుల యుభయులయిండ్లకు నుత్తరపువాకిళ్లు మావాకిటి కెదురుగా 8 మూళ్ళదూరమున బాజాలకు సపిండుల మిద్దెగోడ చాటైయుండుటచే నిరువురి స్థలములసరిహద్దున నింకొకగోడ పెట్టుచో నిదివఱకే మూలకైయున్న మావాకిలి యింకను మూలకగుననియు నింకను బజాలు కడ్డమగుననియు వారు వేఱుపడునప్పు డక్కడ గోడపెట్టకుండ నుండునట్టి యేర్పాటు చేసికొని సరిహద్దు కనఁబడుటకుఁగాఁ బునాదిరాళ్ళుమాత్రము వేసియుంచిరి. శుభకార్యములు వచ్చినప్పు డుభయులవాకిళ్ళ ముందటి స్థలములోఁ గలిపియే పెద్దపందిళ్ళు వేసికొనుచుఁ బరస్పరానుకూల్యముతో నే ప్రవర్తించుచుంటిమి. చివరకుఁ జినప్పయ్య నేను గ్రామాంతరమున కేగియున్నప్పు డుభయులసరిహద్దులో నాలుగైదుమూళ్ళవఱకు గోడపెట్టి పైనఁ బంచకూడ వేసెను. వేసిన మాసమునకో మాసార్థమునకో యేను వచ్చి యేలయిట్లువేసితివను మాటయైనను ననక మౌనమువహించి మరల నతనితో మంచిగనే మనితిని. అయ్యుపేక్ష వీక్షించి,

కం. తమ సౌకర్యముకొఱకై
అమాయికుఁడనయిన నాగృహాసకు బ ట్ట
డ్డముగం బెట్టిరి గోడను
క్రమముగఁ దండ్రియును గొడుకు గడుసరులగుటన్

ఇట్లు.

కం. స్వరచితమగు తచ్ఛిత్తిని
తిరోహితంబైన యిల్లు దేవాలయమం
టరరే! కనుఁ డీదురితము
సరసులు! సవిమర్శదృష్టిసహితుల రగుచున్.

కం. బాజాబుతలల నిం ట్లే యోజనొ కట్టించుకొందు రొకకొందఱు, వా
రే జగతిఁ బూజ్యతములని జేజేయర్పింతు రొక్కొ క్షితిజను లనుచున్?

కం. వీధియరుంగులమీఁదను సాధుల నిందించు చాత్మసదృశుల కెవియో
బోధించుచుఁ గూర్చుండుటె కా ధూర్తత వారు చేయు కార్యం బెపుడున్!

క. దేవాలయమే యగుఁగా. కేవేళను దేవుఁడుండు నిల్లనికర త
ద్దేవాలయశబ్దార్థము! కావున మావాని మాట కాదనఁ గానీ.

క. నున్నగ నున్న దియట యున్మన్నిలయ, న్మనిసొనిల్లు మఱియును. దేవుం
డున్నట్టి యిల్లు నున్నగ నెన్నటికిం గావటంచు నెఱుఁగం డకటా!

ప్రత్యక్షమునఁ బలుకుపరుషము లిట్టివి ఇఁకఁ బరోక్షభాషణము లెట్లుండునో పరిశీలకులు బాగా నెఱుంగఁగలరు ఈమాదిరి నేగియే? సోమేశ్వరస్వామి కైంకర్యమునఁ గూడ నంత ప్రవేశించి యింతలోఁ దండ్రి చచ్చుటయు నీఁడు

క. తాధర్మకర్తయయ్యెను ఆధార్ష్ట్యము చెప్పఁ జాల. అన్యులు కలరిం
కాధర్మకర్తలే ఈక్రోధను ప్రాగల్భ్య మందు గొప్పె యొప్పెన్.

క. ముందుగ సూర్యంబో పఁగియొ వందలు పేర్పెట్టి శివుని వరసౌధము క
ట్టం దలఁచియొ యేదియో తాఁ జందులు ద్రొక్కుట యితం డిసీయువ లోకుల్?

ఇట్లు చిందులు త్రొక్కి త్రొక్కి చివరకు

క. మును యున్న గాని హామిచ్చిన నాము జియొయి నాము శివునకు నిప్పిం
పను మనసు వెట్టెఁ బో యీ వినయప్రయుతుఁ డేమి చెప్పఁగవలయున్?

క. గాలికిఁ జనుపేరాల్ వనమాలికి నర్పించు భంగి మఱియొక్కని దా
నేల శివునకిప్పింప సుశీలుండయి యూర్ధ్వపదము జెందును గాఁబోల్!

ఇట్లే మేమియో పేచీలు పెట్టుచు నేను జయించిన కొన్ని దావాలో నీవలసిన ఖర్చు లీయక యెన్నాళ్ళో జరుపుటయు వారంటము జరుప నోటీసు జారీ చేయించితిని. వచ్చియప్పుడు వందరూపాయలకుఁ బైఁబడిన ఖర్చులు చెందఁజేసెను గాని యంతను గొంత వ్యావహారికత యగపడుపక పోలేదు. అత్తగారికి నేను బాకీయుండ నా నోటుపైఁ జెల్లు వేయించి యంతయుఁ దానే యీయవలెనఁ దప్పించుకొనియెను. వీని యత్తకు జానపాటిలోఁ గొంత వరిపొలము వర్తిలుచుండుటయు నందుఁ గొంత యమ్ముటకుఁ బ్రయత్నించెను. పురుషోత్తము పుచ్చుకొనుటకుఁ బూనుటయు దానికిఁ దద

నంతరపు వారసులు దావావేయుదురనియు దక్కనేరదనియు భయపెట్టెను. భయపడక నేను గయికొనుచుం గొంత క్రయధన మిచ్చి కొంతకు నోటు వ్రాసితిని.

పురుషోత్తము నేను గలసి యాభూమి కొనునప్పుడే విశ్వనాథ మత్తమమలపై నాగ్రహము చూపి యల్లరికొంత యాచరించెనుగాని మామ మంచి ధీరుఁడగుటచే మది జంకక యమ్మి వేసెను. వేసినను విశ్వనాథము వీరిని వేధించుట విడువలేదు. ఆనోటు తనపేర నార్డరువేయించుకొని యస్మత్సమీపమునుండి యయ్యర్థము వసూలుచేయుట కనేకథా ప్రయత్నించెను. అయినను నవసరమున్నంత యర్థ మప్పుడప్పు డడిగి పుచ్చుకొనుచు నస్మత్సమీపముననే యది దాఁచకొనిరి. కాని పదియైదుసంవత్సరముల కెడయో పాటిక వేసి విశ్వనాథము వీరివలన నార్డరువేయించుకొని రు 1{0 లు నావలన వసూలు చేసెను. ఇది యొక ఘనపాతకమనియు నన్ను జయించుటయనియు వానియభిప్రాయము. కాని యప్పుని యన్నప్పు డెప్పుడైనను దీర్చవలసినదే కనుక నెప్పుడో యీనున్న దిప్పుడే యిచ్చితిని. ఇందు విశ్వనాథము పొందిన విజయమేమో యస్మ దపజయమేమో యభిజ్ఞలకంతయు నవగతమే. నన్నింబోలె నాయన్నకొడుకులనుగూడ విశ్వనాథము వేధించి యస్త్రప్రతీకార వ్యాపారవలన నాప్తమైన యనంతరము " అబ్బిన సిగ నబ్బకున్నఁ గాళ్ళు" నను ధర్మ మవలంబించెను. అవలంబించి యవ్వారిఁ దనంతఁదాన పలుకరించుచుఁ గ్రమముగా భోజనభాజనములలోఁ గూడఁ బొత్తుగలిపెను. బలవంతులైన వారద్దే కలిసిపోఁగ పెద్దవాఁడనైన నాకేల బింకమని యేనను సన్నసన్నగా జారిపోతిని. విశ్వనాథమును విశిష్టపశ్చాత్తప్తుఁడై నన్నుఁ బలుకరించఁగడఁగెను. క్రమక్రమముగాఁ గలిసిపోతిమి. అన్యోన్యగృహముల కన్నాదికమున కరుగ మొదలిడితిమి. ఒయ్యనొయ్యఁ బరస్పరగృహచ్ఛిద్రములఁగూర్చి కూడ భాషించుకొంటిమి. వానినెవరేని నోనాడిన నేనోర్వలేకపోయితిని. వాఁడు పైకముపట్ల నాకంటెను నే కొంచెమో హెచ్చుగుట బదులుబదులుగూడ నిచ్చుచు బాసటయ్యెను. నమ్మి నేను జందిరివాసిన్ని మొదలైన స్థలములకు శతము శతార్థము వీనిచేత విత్త మంపుచు వచ్చితిని. ఇచ్చివాఁ డచ్చటి పుస్తకములు మున్నగునవి తెచ్చి నాకిచ్చుచు వచ్చెను. ఇచ్చిన సీయమండిన బలిమిని మీఁదవేసికొనకుండఁ బుత్త్రీసుపనయనములోఁ బెత్తన మిచ్చి విద్వత్సత్కారాదికము వీఁడు చెప్పినట్లే విధించితిని. ఇది యంతయుఁ జూచి, యిరువురము విరోధులుగా నున్నపు డెంతయు వానికి సాయమై నన్ను సాధించుటకుఁ బన్నగడలు పన్నినతద్బంధువులు మధ్య మనమే యాయనకు దాయలైతిమికాని వాండ్రు వాఁడున్ గలసిరో పోయిరని చింతించిరి. ఇట్లు మంచిగా మనుచుమనుచు నరల మావాఁడు ప్రసిద్ధమైన తేలుకొండిస్వభావముచే బాపమెఱుఁడిఁ బార్వతీశమును బై కుసిగొల్పెను. నాదువేశ్మము నుండి వీధికిరావలసిన నీటికాలువను దమ్ముఁడును దానును గలసి పార్వతీశముచేతఁ బూడ్పించుటకుఁ బ్రయత్నించెను. వాని వంటయింటి నుండి గంజి గటిక నాయింటిముందటికి వచ్చిపడునట్లు తూమొకటి పెట్టించెను. వాని గోడలోపలికిఁ దూర్పుఁబడియెనని నాయింటిముందటి రేకులపంచకువేసిన కడ్డి అంపముతోఁ గోసివేయుమని పంపించెను. తమ సౌకర్యముకొఱకుఁ బెట్టఁబడిన యుభయుల యిండ్లముందటి సరిహద్దుగోడ స్వకీయమని తత్పూర్వపక్షముగా నేను దాని కొన సరుఁగునాకారముతో బజాఱుకువేసిన బండ త్రవ్విపాఱవేయుటకు బహుధా పోరాడెను.

అభినవ సరస్వతి

సంపాదకుడు – నాగరఖండస్వర్ణకారవ్యవహారాది బహుగ్రంథకర్తయగు
జానపాటి పట్టాభిరామశాస్త్రి.

ఇది యొకమాసపత్రిక. ఇందు వర్ణాశ్రమధర్మబోధక గ్రంథములును విమర్శనములను వ్యాసములును ప్రకటింపబడును. చందా సం॥ 1 కి రు 3–0–0

ఈ కార్యస్థానమున వెలకు దొరకు పుస్తకములు.

1	విరూపాక్షపీఠగురుపరంపర ...	0	2	0
2	నీతిగీతులు (సుమతిశతకము, దాని శ్లోకములు) ...	0	2	0
3	వాసంతికాపరిణయ నాటకము ...	0	4	0
4	కలికోద్ధారిణి [ప్రాచీనప్రబంధము] ...	0	4	0
5	విశ్వబ్రాహ్మణశబ్దఖండనము, బ్రాహ్మణశబ్దవిచారము	0	2	0
6	వత్సలసీతిశతకము ...	0	1	0
7	సర్వారాధ్య శతావధానము (తిరుపతి వేంకటీయము)	0	8	0
8	సంగరోవము ...	0	8	0
9	విశ్వశబ్దవిచారము ...	0	2	0
10	పురశ్చరణము ...	0	2	0
11	విగ్రహారాధన ఖండనఖండనము ...	0	4	0
12	వెంకనరాజుచరిత్ర (ప్రాచీనప్రబంధము) ...	0	14	0
13	వర్ణవ్యవస్థ ...	0	4	0
14	స్వర్ణకారవ్యవహారము ..	1	8	0
15	సత్యహరిశ్చంద్ర చరిత్రము ..	0	10	0
16	నాడీసంహిత (ఆంధ్రము) ...	2	0	0
17	భారతీయప్రబోధము (పిడుపాటి చిదంబరశాస్త్రి)	0	4	0
18	ధర్మనిర్ణయము.	0	4	0
19	అస్పృశ్యతానివారణఖండనము (మల్లాది రామకృష్ణ చయనులుగారు)	0	8	0
20	భారతకథాతత్త్వనిర్ణయము ...	0	4	0
21	స్కాందమహాపురాణాంతర్గత నాగరఖండము (౧ సంపుటము)	1	0	0
22	డిటో నాగరఖండము (౨ సంపుటము)	1	8	0
23	డిటో నాగరఖండము (3 సంపుటము)	1	8	0
24	డిటో నాగరఖండము (౪ సంపుటము)	1	8	0
25	పల్నాటివీరచరిత్ర	0	12	0
26	ఆరోగ్యభాస్కరము	0	6	0
27	భాగవతరహస్యములు	0	4	0
28	సోమేశ్వరశతకము	0	2	0

అభినవసరస్వతీకార్యస్థానము, జానపాడు, పిడుగురాళ్ళపోస్టు,
గుంటూరు జిల్లా.

సహాయులు

౧ మెదక్ శివాజీ రావు దేశముఖుగారు, నల్లపల్లి
౨ వావిళ్ళ వెంకటేశ్వరశాస్త్రి గారు, చెన్నపట్టణము.
౩ తిప్పరాజు రామేశ్వరరావుగారు, కరణము, దుగ్గిరాల
౪ తిరుమలనల్లాన్ చక్రవర్తి నరసాచార్యులు; అయ్యవార్లంగారు [illegible]
౫ రాయసమూరి బంగారావుగారు, అయినాపురము.
౬ రాజా మంత్రిప్రగడ రాఘవరావుగారు - లింగగిరి.
౭ చిక్కరాజా మల్లపల్లి రామారావుగారు - చెరుకుర్తి.
౮ బాదరగుల సంగమేశ్వరరావు జీ. గారు

శ్రీ శ్రీ జగద్గురు శృంగేరి సంస్థాన పీఠంబు

౯ రామరాజభూషణ భాషానిలయము - పెంట్లవెల్లి.
౧౦ అద్దంకి ... తిరువేంగడతాతదేశికాచార్యులయ్యవార్లంగారు, తక్కెళ్ళపాడు.
౧౧ మిర్యాలపురం రామకృష్ణారావు గారు, కొల్లాపురం.
౧౨ మల్లాది నరసింహమూర్తిగారు, ప్లీడరు, గురజాల.
౧౩ కొత్వాలి కమలాకరరావు దేశముఖుగారు, నల్లపల్లి.
౧౪ తడికొండ వెంకటేశ్వరరావుదేశముఖుగారు, పులిగిళ్ళ
౧౫ వెల్లుట్ల నరసింహారావు దేశముఖుగారు, జనగామ
౧౬ రాజా మంత్రిప్రగడ వెంకటహనుమంతరావుగారు, లింగగిరి.
౧౭ జింకా వెంకటసుబ్బారావుగారు, వకీలు, గురజాల.
౧౮ రామకృష్ణారెడ్డిగారు, వైకుంఠిని.
౧౯ వద్దిరాజు సత్యనారాయణరావు దేశపాండ్యా గారు, తెడిపల్లి.
౨౦ గోటేపర్తి సుబ్బారావుగారు, వకీలు, సింగరేణి కాలరీసు.
౨౧ మారేపల్లి వెంకటకిషన్ రావు, సూర్యనారావు దేశముఖుగార్లు, కొత్తపల్లి
౨౨ దంటు లక్ష్మీనరసింహముగారు - ముద్దపల్లి.
౨౩ గోటేటి వేణుగోపాలరావు గారు, పోలీస్ సర్కిలిన్స్పెక్టరు, ఒంగోలు.
౨౪ మద్దూరు సాంబయ్యగారు - పొగాకుకంపెని - పరుచూరు.

సామ్యవాదము గెలువదు

... సామ్యవాదులు...విప్లవమును గలిగించు ... బంధురమార్గములను ద్రొక్కుచున్నారే కాని యట్లుసంభవించునపుడు వానిని భరించలేని స్థితిలో నుండుటచే దేశము నల్లకల్లోలము చేయుచున్నారు. అఱచేతిలోఁ గైలాసమును జూపెద మనుచున్నారు. భూలోకమునకే స్వర్గమును దింపెద మనుచున్నారు. కాని భూలోకమునకు దిగివచ్చు లోపల నాస్వర్గము నరకమై పోఁగలదు. మనచేతిలో సైన్యాధికారము లేక యవస్థ పడుకాలములో బ్రిటిషింపీరియలిజముకూడ లేకపోయిన నరకము గాక మఱేమగును?